News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :125 | ఖమ్మం | శుక్రవారం, జూన్ 20, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



# హైదరాబాద్ మెట్రో ఫేజ్-2 మంజూరు చేయండి..

## కేంద్రమంత్రికి సీఎం రేవంత్ విజ్ఞప్తి

- మెట్రో ఫేజ్-2... ఇతర శాఖల అనుమతులు ఇప్పించాలని రేవంత్ రెడ్డి అభ్యర్థన
- హైదరాబాద్ మెట్రో రెండో దశకు అనుమతివ్వాలని కేంద్రానికి సీఎం విజ్ఞప్తి
- కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో రేవంత్ రెడ్డి భేటీ
- 76.4 కి.మీ. మేర మెట్రో ఫేజ్-2 ప్రతిపాదన
- రూ.24,269 కోట్ల ప్రాజెక్టు, కేంద్రంతో కలిసి చేపట్టేందుకు రాష్ట్రం సిద్ధం
- సవరించిన డీపీఆర్ సమర్పించామని కేంద్ర మంత్రికి వివరణ

:హైదరాబాద్ మెట్రో ఫేజ్-2కు వెంటనే అనుమతులు మంజూరు చేయాలని కేంద్ర పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.జూన్ 19న ఢిల్లీలో ఖట్టర్ తో సమావేశమైన రేవంత్ రెడ్డి. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాఖబాద్ లో 76.4 కిలోమీటర్ల పొడవైన మెట్రో ఫేజ్-2 అవసరం ఎంతో ఉందని కేంద్ర మంత్రికి తెలియజేశారు. ఫేజ్ 2 అనుమతిపై ఇప్పటికే పలుమార్లు ప్రధాని మోదీని కలిసి విజ్ఞప్తి చేశారు సీఎం రేవంత్. రూ.24,269 కోట్ల విలువైన ఈ ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వంతో కలిసి ఉమ్మడి ప్రాజెక్టుగా చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని వివరించారు. మెట్రో ఫేజ్-2 సాకారమైతే

వివరాలు 2లో..

### సీఆర్ పాటిల్ సానుకూలంగా
## స్పందించారు

- పాటిల్ ను కలిసిన రేవంత్, ఉత్తమ్ కుమార్ రెడ్డి
- బనకచర్ల ప్రాజెక్టుపై అభ్యంతరాలు
- ఇద్దరు సీఎంలతో మీటింగ్ ఏర్పాటు చేస్తానన్న కేంద్ర మంత్రి



ఆంధ్రప్రదేశ్ చేపడుతున్న గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ ప్రభుత్వం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ ప్రాజెక్టు రాష్ట్ర పునర్విభజన చట్టానికి విరుద్ధమని పేర్కొంటూ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కలిసి కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణ లేవనెత్తిన అంశాలను పరిగణనలోకి తీసుకుంటామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు. త్వరలోనే ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ఒక సమావేశం ఏర్పాటు చేస్తానని చెప్పారని వెల్లడించారు.

# పచ్చజెండా ఊపింది రేవంతే

- కేసీఆర్ హయాంలో ఎపెక్స్ కౌన్సిల్‌లో బనకచర్లపై చర్చే జరగలేదు
- ఏటా 3 వేల టీఎంసీలు సముద్రంలోకి వృథాగా పోతున్నాయని చెప్పింది సీడబ్ల్యూసీనే
- వాటిలో 1,950 టీఎంసీలు తెలంగాణకు కేటాయించాలని కేసీఆర్ డిమాండ్ చేశారు: మాజీ మంత్రి హరీశ్‌రావు



తెలంగాణ నీళ్ల విషయంలో రాజీపడి.. బనకచర్లకు పచ్చజెండా ఊపింది రేవంత్‌రెడ్డే అని భారాస సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. చంద్రబాబుకు ఆయన దాసోహం అవుతున్నారని, ఇది తెలంగాణకు ద్రోహం చేయడమేనని ధ్వజమెత్తారు. రాష్ట్ర హక్కులను చంద్రబాబుకు, ఏపీకి రాసిస్తానంటే తెలంగాణ ప్రజలు ఊరుకోరని, అయినా తెలంగాణ నీటి వినియోగానికి అనుమతిచ్చేందుకు

వివరాలు 2లో..

# ఆ ఆరోపణలు నిరూపిస్తే రాజకీయాల నుంచి వైదొలుగుతా



హైదరాబాద్: కాళేశ్వరం విషయంలో తనపై బురదచల్లడం సరికాదని భాజపా ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. చేస్తున్న ఆరోపణలను నిరూపిస్తే రాజకీయాల నుంచి వైదొలుగుతానని చెప్పారు.

వివరాలు 2లో..

# ఖమేనీని అంతమొందిస్తాం

- ఇజ్రాయెల్ హెచ్చరిక
- నతాంజ్, అరాక్ అణుకేంద్రాలపై బాంబులు
- ఇరాన్ దాడుల్లో ఇజ్రాయెల్‌లో 240 మందికి గాయాలు
- చర్చలకు 2 వారాల గడువిచ్చిన ట్రంప్ ఆ తరువాత దాడులపై నిర్ణయం
- మధ్యవర్తిత్వానికి సిద్ధమన్న పుతిన్



ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీని అంతమొందిస్తామని ఇజ్రాయెల్ హెచ్చరించింది. ఆయన ఈ భూమ్మీద ఉండటానికి అర్హుడు కాదని పేర్కొంది. ఇజ్రాయెల్ దక్షిణ ప్రాంతంలోని బీర్‌షెబాలో ఓ ఆసుపత్రిని ఇరాన్ క్షిపణి తాకడంతో

వివరాలు 2లో..

# కాంగ్రెస్ కార్యకర్తలు సింహాలు, సివంగులు



- లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ 55వ జన్మదిన వేడుకలు
- కాంగ్రెస్ కార్యకర్తలను "బబబ్బర్ షేర్, షేర్నీ"లుగా అభివర్ణించిన రాహుల్
- కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే, ప్రధాని మోదీ, ఇండియా కూటమి నేతల శుభాకాంక్షలు
- తమిళనాడు సీఎం ఎం.కె. స్టాలిన్, బెంగాల్ సీఎం మమతా బెనర్జీల ప్రత్యేక విషెస్
- ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయిన తల్లి సోనియా గాంధీతో కొంత సమయం గడిపిన రాహుల్
- రాజ్యాంగ విలువల పట్ల రాహుల్ నిబద్ధతను కొనియాడిన మల్లికార్జున ఖర్గే

వివరాలు 2లో..

# 12 మంది మావోయిస్టుల లొంగుబాటు

## లొంగిపోయినవారి వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ రోహిత్‌రాజు



నిషేధిత మావోయిస్టు పార్టీలో వివిధ హోదాల్లో పని చేస్తున్న నాయకులు, సభ్యులు మొత్తం 12 మంది భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసుల ఎదుట గురువారం

వివరాలు 2లో..

# మహిళా సంఘాలకు 381 డ్రోన్లు పంపిణీ చేస్తాం



కేంద్ర ప్రభుత్వ పథకం నమో డ్రోన్ దీదీ కింద సరఫరా అయ్యే 381 డ్రోన్లను మహిళాసంఘాలకు అందిస్తామని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. గురువారం సచివాలయంలో ఆయన తమ శాఖపై సమీక్ష నిర్వహించారు.

వివరాలు 2లో..

# ఎవరి ఆదేశాలతో ఫోన్ ట్యాపింగ్ చేశారు?

## ప్రభాకర్ రావును సుదీర్ఘంగా ప్రశ్నించిన సిట్

- ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్ రావు నాలుగోసారి విచారణ
- జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో సుమారు 8 గంటల పాటు ప్రశ్నలు
- మహేశ్ కుమార్ గౌడ్, జైపాల్ రెడ్డి వాంగ్మూలాల ఆధారంగా విచారణ
- ప్రణీత్ రావు ఇచ్చిన సమాచారంతో ప్రభాకర్ రావును ప్రశ్నించిన సిట్
- 618 ఫోన్ల ట్యాపింగ్‌పై లోతుగా దర్యాప్తు చేస్తున్న అధికారులు
- ఎవరి ఆదేశాలతో ట్యాపింగ్ జరిగిందనే కోణంలో విచారణ



తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో దర్యాప్తు ముమ్మరంగా కొనసాగుతోంది. ఈ కేసులో ప్రధాన ఆరోపణలు ఎదుర్కొంటున్న స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబీ) మాజీ అధిపతి ప్రభాకర్ రావును ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)

వివరాలు 2లో..

# గుడ్ న్యూస్: రైతుల అకౌంట్లో రూ. 30 వేలు పడ్డయ్



:తెలంగాణలో ఐదు ఎకరాల లోపు రైతులకు రైతు భరోసా నిధులు రిలీజ్ చేసింది ప్రభుత్వం. జూన్ 19న రూ.1189.43 కోట్లు రిలీజ్ చేసింది. 4 లక్షల 43 వేల మంది రైతుల ఖాతాలో డబ్బులు జమ చేసింది వ్యవసాయ శాఖ. ఇప్పటి వరకు ప్రభుత్వం జూన్ 16న రెండెకరాల్లోపు రైతులకు, జూన్ 17న మూడెకరాల్లోపు,జూన్

# హైదరాబాద్ మెట్రో ఫేజ్-2 మంజూరు చేయండి..

- మొదటి పేజి తరువాయి

మొత్తం 9 కారిడార్లలో 185 కిలోమీటర్ల మార్గం అందుబాటులోకి రానుంది. నగరంలో రాకపోకలు వేగంగా సాగడంతో పాటు రహదారులపై రద్దీ తగ్గుతుందని.. సుస్థిరాభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని రేవంత్ తెలిపారు. హైదరాబాద్ మెట్రో ఫేజ్-2 ఆవశ్యకతను దృష్టిలో ఉంచుకొని ఇతర శాఖల నుంచి అవసరమైన అనుమతులు ఇప్పించాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు.
డీపీఆర్ పూర్తయిన వాటిలో నాగోల్-ఎయిర్?పోర్టు, రాయదుర్గం-కోకాపేట నియోపోలీస్, ఎంజీబీఎస్-చాంద్రాయణగుట్ట (ఓల్డ్ సిటీ మెట్రో), మియాపూర్-పఠాన్?చెరు, ఎల్బీనగర్-హయత్?నగర్ కారిడార్లు ఉన్నాయి. వీటికి సంబంధించి మొత్తం 76.2 కిలోమీటర్ల మార్గానికి గాను రూ.24,269 కోట్లు ఖర్చవుతుందని హెచ్ఎంఆర్ఎల్ అంచనా వేసింది. ఆరో కారిడార్ అయిన ఎయిర్ పోర్టు-ఫోర్త్ సిటీ మార్గంలో 40 కిలోమీటర్లకు గాను రూ.8,000 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేసింది. మెట్రో మొదటి ఫేజ్ లో మూడు కారిడార్లలో 69 కిలోమీటర్ల మార్గం అందుబాటులోకి వచ్చింది. ఇప్పుడు రెండో ఫేజ్ పూర్తయితే

**తెలంగాణ 1,500 టీఎంసీలు వాడుకోవడానికి అనుమతిస్తే ఓకే**

"తెలంగాణలో 1.50 కోట్ల ఎకరాలకు నీరందించేలా గోదావరిలో 1,000, కృష్ణాలో 500 కలిపి.. 1,500 టీఎంసీలు ఉపయోగించుకోవడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిరభ్యంతర పత్రం (ఎన్‌వోసీ) ఇచ్చి, దానికి కేంద్రం కూడా ఆమోదం తెలిపితే.. ఏపీ బనకచర్ల సహా ఏ ప్రాజెక్టులు నిర్మించుకున్నా తెలంగాణకు అభ్యంతరం లేదని కేంద్రమంత్రికి చెప్పాం. పోలవరం-బనకచర్ల లింక్ ద్వారా కాకుండా.. ఇచ్చంపల్లి-నాగార్జునసాగర్ అనుసంధానం ద్వారా పెన్నా పరీవాహక ప్రాంతానికి ఏపీ సర్కారు నీరు తీసుకెళ్లాలనుకుంటే దానిపై చర్చించడానికి మేం సిద్ధం అని తెలిపాం. ఈ రెండు ప్రతిపాదనలనూ పక్కన పెట్టి బనకచర్లపై ముందుకెళ్లడం చట్టవిరుద్ధమవుతుంది కాబట్టి దాన్ని నిలువరించాలని కోరాం. అందుకు కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందిస్తూ.. అతి త్వరలో ఇరు రాష్ట్రాల సీఎంల సమావేశం ఏర్పాటు చేసి అన్ని విషయాలూ చర్చిస్తామని హామీ ఇచ్చారు. కేంద్రమంత్రితో చర్చలు గంటసేపు మంచి వాతావరణంలో జరిగాయి. తెలంగాణకు అన్యాయం చేయబోమని, తప్పనిసరిగా రాష్ట్ర ప్రయోజనాలను కాపాడతామని సీఆర్ పాటిల్ స్పష్టం చేశారు.

**వెంటనే జలాలు, నిధులు కేటాయించండి**

ఇదే సమయంలో తెలంగాణ ప్రాజెక్టులకు అనుమతులు సత్వరం ఇవ్వాలని విజ్ఞప్తి చేశాం. రాష్ట్రంలో మేం అనేక ప్రాజెక్టులు వేగంగా నిర్మించాలనుకుంటున్నాం. కానీ అనుమతుల కోసం మేం చేసిన దరఖాస్తులను చాలా నిదానంగా, ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదనలపై వేగంగా నిర్ణయం తీసుకొనే ప్రక్రియ కొనసాగుతున్నట్లుగా భావిస్తున్నామని కేంద్రమంత్రికి చెప్పాం. ఇలాంటి చర్యల ద్వారా రెండు రాష్ట్రాల మధ్య ఇబ్బందికర పరిస్థితులు తీసుకురావొద్దని కోరాం. పాలమూరు-రంగారెడ్డి, సమ్మక్క-సారక్క, తుమ్మిడిహెట్టి ప్రాజెక్టులకు నీటి కేటాయింపులు వెంటనే చేయాలని అడిగాం. గంగ, యమునా నదుల ప్రక్షాళనకు నిధులిచ్చినట్లుగానే మూసీ నది పునరుజ్జీవ కార్యక్రమానికి సాయం చేయాలని ముఖ్యమంత్రి కేంద్రాన్ని కోరారు.

**కృష్ణా ట్రైబ్యునల్ తీర్పు వెంటనే వెలువడేలా చూడండి**

కృష్ణా జలవివాద ట్రైబ్యునల్-2 తీర్పు త్వరగా వెలువడేలా చూడాలని కేంద్రమంత్రిని కోరాం. ఇంత సుదీర్ఘంగా అనిశ్చిత పరిస్థితి కొనసాగించడం మంచిది కాదని, ట్రైబ్యునల్ త్వరగా తన పనిముగించేలా చూడాలని కోరాం" అని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వివరించారు. కేంద్రం నుంచి సరైన స్పందన లేకపోతే కోర్టుకు వెళ్తారా?.. అన్న ప్రశ్నకు బదులిస్తూ.. "తెలంగాణ ప్రయోజనాలను కాపాడటంలో మేం వెనుకాముందూ ఆలోచించం. రాష్ట్ర ప్రయోజనాలే మాకు సర్వోత్కృష్టం. న్యాయం జరగకుంటే దీనిపై సుప్రీంకోర్టుకు వెళ్లడానికి వెనుకాడం" అని ఉత్తమ్ స్పష్టం చేశారు.

# మహిళా సంఘాలకు 381 డ్రోన్లు పంపిణీ చేస్తాం

- మొదటి పేజి తరువాయి

"రాష్ట్రంలో జులై వరకు సరిపడా ఎరువుల నిల్వలు ఉన్నాయి. ఆగస్టు మాసానికి అవసరమైన ఎరువులను తెప్పించాలి. రాష్ట్రం ఏర్పడిన తరువాత ఎన్నడూ లేని విధంగా ఈ సారి 1,55,257 టన్నుల జొన్నలను మార్క్‌ఫెడ్ ద్వారా కొన్నాం. పంట ఉత్పత్తులకు కనీస మద్దతు ధరలు నిర్దేశించే వ్యవసాయ ఖర్చులు, ధరల కమిషన్‌కు రాష్ట్ర ప్రభుత్వం తరఫున నివేదిక ఇస్తాం" అని చెప్పారు.

**నెదర్లాండ్స్ కంపెనీ ప్రతినిధులతో భేటీ**

వ్యవసాయ రంగంలో కృత్రిమ మేధ వినియోగానికి సహకరిస్తామని నెదర్లాండ్స్‌కు చెందిన ఏఆర్ఐక్యూటీ సంస్థ ముందుకొచ్చింది. సంస్థ ప్రతినిధులు గాల్లి వినయ్, నడింపల్లి అనిరుధ్‌లు మంత్రి తుమ్మలను సచివాలయంలో కలిసి వ్యవసాయంలో ఏఐ వినియోగ ప్రాజెక్టు గురించి వివరించారు. ప్రతిపాదనలు ఇవ్వాలని మంత్రి వారికి సూచించారు.

# కాంగ్రెస్ కార్యకర్తలు సింహాలు, సివంగులు

లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ గురువారం తన 55వ జన్మదినం జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ నాయకులు, కార్యకర్తలను "బబ్బర్ షేర్ (గంభీరమైన సింహాలు), షేర్నీ (ఆడ సింహాలు)" అంటూ వారిలో నూతనోత్సాహం నింపారు. తనకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.
రోజంతా రాహుల్ గాంధీకి పుట్టినరోజు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. కడుపు సంబంధిత అనారోగ్యంతో నాలుగు రోజుల పాటు ఢిల్లీలోని ఆసుపత్రిలో చికిత్స పొంది డిశ్చార్జ్ అయిన తన తల్లి సోనియా గాంధీతో రాహుల్ కొంత సమయం గడిపినట్లు సమాచారం. అంతకుముందు, కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. "రాజ్యాంగ విలువల పట్ల మీకున్న అంకితభావం, అణగారిన కోట్ల మంది ప్రజల సామాజిక, రాజకీయ, ఆర్థిక న్యాయం పట్ల మీకున్న ప్రగాఢ కరుణ మిమ్మల్ని ప్రత్యేకంగా నిలబెడుతున్నాయి" అని ఖర్గే పేర్కొన్నారు. "మీ చర్యలు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలైన భిన్నత్వంలో ఏకత్వం, సామరస్యం, కరుణను నిరంతరం ప్రతిబింబిస్తాయి. మీరు అధికారంలో ఉన్నవారికి సత్యాన్ని వినిపిస్తూ, అట్టడుగున ఉన్న వ్యక్తికి అండగా నిలిచే మీ యాత్రను కొనసాగిస్తున్నందున, మీరు ఆయురారోగ్యాలతో, సంతోషంగా జీవించాలని కోరుకుంటున్నాను" అని ఖర్గే ఎక్స్ వేదికగా సందేశమిచ్చారు. మల్లికార్జున ఖర్గేతో పాటు ఇతర పార్టీ నాయకులు, కార్యకర్తలకు రాహుల్ గాంధీ ఎక్స్ ద్వారా కృతజ్ఞతలు తెలిపారు. "కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే గారికి, మా నాయకులకు, కాంగ్రెస్ కుటుంబంలోని ప్రతి బబ్బర్ షేర్ మరియు షేర్నీకి మీ శుభాకాంక్షలకు, మద్దతుకు ధన్యవాదాలు. మీ ప్రేమ, బలం ప్రతిరోజూ నన్ను ఉత్తేజపరుస్తాయి. మనం సత్యం కోసం, న్యాయం కోసం, భారతదేశం కోసం కలిసి నిలబడదాం" అని రాహుల్ గాంధీ తన సందేశంలో పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీతో పాటు, ఇండియా కూటమిలోని పలు పార్టీల నాయకులు కూడా రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.
తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్, రాహుల్ గాంధీని "రక్త సంబంధంతో కాకుండా, ఆలోచన, దృక్పథం, లక్ష్యంతో ముడిపడిన ఆశయ సోదరుడు" అని అభివర్ణించారు. "మీరు ధైర్యంగా నిలబడి, నాయకత్వం వహించాలని కోరుకుంటున్నాను. ఉజ్వల భారతదేశం దిశగా మన ప్రయాణంలో విజయం మనదే అవుతుంది" అని సీఎం స్టాలిన్ ఎక్స్ లో తెలిపారు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, "రాహుల్ గాంధీ గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. మీకు మంచి ఆరోగ్యం, అద్భుతమైన సంవత్సరం శుభాకాంక్షలు!" అని పేర్కొన్నారు. సమాజ్‌వాదీ పార్టీ అధినేత, ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్, "రాహుల్ గాంధీ గారికి జన్మదిన శుభాకాంక్షలు. ఆయన సమ్మిళిత, సర్దుబాటు, సమగ్ర సామాజిక-రాజకీయ క్రియాశీలతకు శుభాకాంక్షలు!" అని అన్నారు. నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ సుప్రియా సూలే కూడా రాహుల్ గాంధీకి శుభాకాంక్షలు తెలుపుతూ, "లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ గారికి జన్మదిన శుభాకాంక్షలు. ఈ ఏడాది మీకు ఆరోగ్యకరంగా ఉండాలని కోరుకుంటున్నాను!" అని అన్నారు. రాహుల్ గాంధీకి శుభాకాంక్షలు తెలిపిన వారిలో రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సచిన్ పైలట్, ఏఐసీసీ మీడియా మరియు ప్రచార విభాగం చైర్మన్ పవన్ ఖేరా తదితరులు ఉన్నారు.

# పచ్చజెండా ఊపింది రేవంతే

- మొదటి పేజి తరువాయి

చంద్రబాబు ఎవరని, ఆయనకేం హక్కుందని హరీశ్‌రావు నిలదీశారు. హైదరాబాద్‌లోని తెలంగాణభవన్‌లో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. "బనకచర్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తట్టిలేపిందే భారాస. 968 టీఎంసీల వినియోగానికి తెలంగాణలో రూపకల్పన జరిగింది. అందులో 946 టీఎంసీలకు సీడబ్ల్యూసీ, హైడ్రాలజీ క్లియరెన్సులు వచ్చాయి. ఇవి కాకుండా.. సముద్రంలో కలుస్తున్న 3 వేల టీఎంసీల్లో తెలంగాణ వాటా కింద 1,950 టీఎంసీలు కేటాయించాలని కేసీఆర్ డిమాండ్ చేశారు. కృష్ణాలోనూ 763 టీఎంసీలు తెలంగాణకు రావాలని బ్రిజేశ్‌కుమార్ ట్రైబ్యునల్ ముందు వాదనలు వినిపించింది భారాస ప్రభుత్వమే. గోదావరిలో 1,000 టీఎంసీలు, కృష్ణాలో 500 టీఎంసీలు వాడుకునేందుకు తెలంగాణకు అనుమతిస్తే చాలని ఏపీ సీఎం చంద్రబాబును రేవంత్‌రెడ్డి కోరుతున్నారు. ఏపీ ఎన్ని ప్రాజెక్టులు కట్టుకున్నా అభ్యంతరం లేదంటున్నారు. ఇది తెలంగాణకు ద్రోహం చేయడమే. ఒక పక్క కృష్ణాలో 763 టీఎంసీలు కేటాయించాలని ట్రైబ్యునల్ ముందు వాదనలు వినిపిస్తుండగా, 500 టీఎంసీలు చాలని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానిస్తే.. మన వాదనలకు విలువ ఉంటుందా?

**ఎపెక్స్ కౌన్సిల్ వివరాల వక్రీకరణ**

గోదావరి నుంచి ఏటా కనీసం 3 వేల టీఎంసీల నీళ్లు సముద్రంలో కలుస్తాయంటూ 60 ఏళ్ల లెక్కలను కేంద్ర జల సంఘమే(సీడబ్ల్యూసీ) వెల్లడించింది. ఇదే విషయాన్ని ఎపెక్స్ కౌన్సిల్ సమావేశంలో కేసీఆర్ చెప్పారు. ఈ నీటిని ఎలా ఉపయోగించుకోవాలనే అంశంపై ఇరు రాష్ట్రాలు కూర్చొని మాట్లాడుకోవాలని, రెండు రాష్ట్రాలకూ ప్రయోజనం చేకూరేలా ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. అసలు బనకచర్లపై ఆనాడు చర్చే జరగలేదు. ఆనాటి సమావేశంలో కేసీఆర్ మరో విషయాన్నీ స్పష్టం చేశారు. గోదావరి-కృష్ణా నదుల అనుసంధానం విషయంలో తెలంగాణను సంప్రదించకుండా.. ఎట్టి పరిస్థితుల్లోనూ ముందుకెళ్లకూడదని, ఒకవేళ వెళ్తే అందుకు తెలంగాణ అంగీకరించదనీ ఆయన కుండబద్దలు కొట్టారు. ఈ విషయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి దాచిపెట్టి, వాస్తవాలను వక్రీకరించారు. ఏ ప్రాజెక్టు ఏ బేసిన్ పరిధిలో ఉంటుందో ఆయనకు కనీస అవగాహన లేదని నిన్నటి పవర్ పాయింట్ ప్రజంటేషన్‌లో తెలిసిపోయింది. కేసీఆర్, జగన్‌ల మధ్య సమావేశాల గురించీ రేవంత్ అబద్ధాలు చెప్పారు. ఆ ఎజెండా ఉంటే బయటపెట్టాలి. బేసిన్ వెంట నీళ్లు తేవాలని అప్పుడు అనుకున్నారు. దానివల్ల నాగార్జునసాగర్, శ్రీశైలం పరిధిలో నీళ్లు వస్తాయని కేసీఆర్ ప్రతిపాదించారు. దానికి జగన్ ఒప్పుకోలేదు. దీంతో అది ముందుకుపోలేదు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే శ్రీశైలం రైట్ బ్యాంక్ కెనాల్ లైనింగ్ పనులు ప్రారంభమయ్యాయి. దాన్ని నిలువరించాల్సిన బాధ్యత రేవంత్‌రెడ్డిపై ఉంది. దానిపై ఎందుకు స్పందించరు" అని హరీశ్‌రావు ప్రశ్నించారు.

# ఖమేనీని అంతమొందిస్తాం

- మొదటి పేజి తరువాయి

200 మందికి గాయాలయ్యాయి. దీంతోపాటు టెల్ అవీవ్‌లోని నివాస భవనాలను ఇరాన్ క్షిపణులు తాకాయి. ఇక్కడ 40 మంది వరకూ గాయపడ్డారు. దీంతో గురువారం ఇజ్రాయెల్ ఆగ్రహంతో ఊగిపోయింది. ఖమేనీని లక్ష్యంగా చేసుకుంటామని ఆ దేశ రక్షణ మంత్రి కట్జ్ హెచ్చరించారు. ప్రధాని నెతన్యాహు మాట్లాడుతూ.. టెహ్రాన్ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. చర్చల ద్వారా పరిష్కారం కనుగొనడానికి ఇరాన్‌కు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ 2 వారాల గడువిచ్చినట్లు శ్వేతసౌధం వర్గాలు వెల్లడించాయి. ఆ తరువాత దాడులపై నిర్ణయం తీసుకుంటారని తెలిపాయి. మరోవైపు ఇరాన్‌లోని అణు కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ బాంబుల వర్షం కురిపించింది. ఇక ఇరుదేశాల మధ్య మధ్యవర్తిత్వం చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రకటించారు. ఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధం పట్ల చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇజ్రాయెల్ దాడులను పుతిన్, జిన్‌పింగ్ ఖండించారు.

**అణు స్థావరాలే లక్ష్యంగా.**

టెహ్రాన్‌కు 250 కిలోమీటర్ల దూరంలో ఉన్న అరాక్ భార జల కేంద్రంపై ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు దాడి చేశాయి. ప్రధాన అణుకేంద్రం నతాంజ్‌పైనా ఐడీఎఫ్ బాంబుల వర్షం కురిపించింది. ఇరాన్ బహుళ వార్ హెడ్‌లున్న క్షిపణులను ప్రయోగిస్తోందని ఇజ్రాయెల్ రక్షణ దళం (ఐడీఎఫ్) పేర్కొంది.

**దద్దరిల్లిన ఇజ్రాయెల్**

ఇరాన్ క్షిపణులతో టెల్ అవీవ్, జెరూసలెం, హైఫా నగరాలు దద్దరిల్లాయి. ఇజ్రాయెల్ వ్యాప్తంగా సైరన్లు మోగాయి. మొత్తం 240 మందికి గాయాలయ్యాయి. బీర్‌షెబాలోని సోరోకా ఆసుపత్రి పక్కనే ఇజ్రాయెల్ సైనిక కార్యాలయం ఉందని, అందుకే దాడి చేశామని ఇరాన్ పేర్కొంది. ఈ దాడిని ఇజ్రాయెల్ తీవ్రంగా పరిగణించింది.
ఇరాన్ భూతల బలగాల కమాండర్‌గా బ్రిగేడియర్ జనరల్ మహమ్మద్ కరామీని నియమిస్తూ గురువారం ఖమేనీ ఉత్తర్వులు జారీ చేశారు.
ఖమేనీని లక్ష్యంగా చేసుకుంటే అమెరికా పౌరులపై దాడులు చేస్తామని ఇరాకీ మిలిటెంట్ సంస్థలు హెచ్చరించాయి.

**భారత్‌కు తిరిగొచ్చిన 110 మంది విద్యార్థులు**

ఇరాన్ నుంచి ఆర్మేనియా మీదుగా 110 మంది భారతీయ విద్యార్థులు గురువారం సురక్షితంగా భారత్ చేరుకున్నారు. 'ఆపరేషన్ సింధు' పేరిట భారతీయులను వెనక్కి రప్పించేందుకు కేంద్రం చర్యలు చేపట్టిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగానే వీరు స్వదేశానికి చేరుకున్నారు. భారత్‌కు తిరిగివచ్చిన వారిలో 90 మంది జమ్మూ కశ్మీర్‌కు చెందినవారు.

**ఇజ్రాయెల్ నుంచీ తరలింపు**

ఇజ్రాయెల్‌లోని భారతీయులనూ స్వదేశానికి రప్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం టెల్ అవీవ్‌లోని భారత రాయబార కార్యాలయం ఏర్పాట్లు చేస్తోందని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇజ్రాయెల్

# నేరస్తులతో రాజకీయాలు చేయాల్సిన పరిస్థితి వచ్చింది

- మొదటి పేజి తరువాయి

తమ ప్రభుత్వం ఎవరిని టార్గెట్ చేయలేదని, చట్టం తన పని తానూ చేస్తోందని అన్నారు చంద్రబాబు.చట్టాన్ని ఉల్లంఘించేవాళ్లను ఏమనాలి.. గంజాయి, బెట్టింగ్ బ్యాచ్, రౌడీలకు విగ్రహాలు పెడతారా అని ప్రశ్నించారు చంద్రబాబు.
రౌడీయిజం, చట్టాన్ని ఉల్లంఘించేవాళ్లను హీరోలుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని.. ఒకవైపు యోగాడే జరుగుతుంటే మరికొందరు రప్పా రప్పా అంటున్నారని అన్నారు. ఒకప్పుడు ఊళ్లలో గ్రామ దేవతలకు పొట్టేళ్లను బలి ఇచ్చేటప్పుడు రప్పా రప్పా అనేవారని అన్నారు చంద్రబాబు. ఇష్టానుసారంగా టెర్రరిజం క్రియేట్ చేస్తే ఊరుకోమని... ఒకప్పుడు నేరస్తులతో దూరంగా ఉండేవాళ్లం... ఇప్పుడు నేరస్తులతో కలిసి రాజకీయాలు చేయాల్సి వస్తోందని అన్నారు చంద్రబాబు. ఏపీలో ప్రతి ఒక్కరి ఆలోచన అమరావతిపైనే ఉందిబుధవారం ( జూన్ 18 ) సత్తెనపల్లిలో వైఎస్ జగన్ పర్యటన సందర్భంగా జరిగిన ఘటనలను ఉద్దేశించి ఈమేరకు వ్యాఖ్యలు చేశారు చంద్రబాబు. సత్తెనపల్లిలో పర్యటనకు ప్రభుత్వం ఆంక్షలు విధించినప్పటికీ పార్టీ కార్యకర్తలు భారీ ఎత్తున చేరుకోవడం ఉద్రిక్తతకు దారి తీసింది. ఈ సందర్భంగా సింగయ్య అనే వృద్ధ రైతు కారు కింద పడి చనిపోవడం, తొక్కిసలాట ఘటనలను ప్రభుత్వం సీరియస్ గా తీసుకుంది.

# రైతుల అకౌంట్లో రూ. 30 వేలు పడ్డయ్

- మొదటి పేజి తరువాయి

18న నాలుగు ఎకరాల్లోపు జూన్ 19న ఐదు ఎకరాల్లోపు రైతు భరోసా నిధులు జమ చేసింది. విడతల వారీగా డబ్బులు రిలీజ్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటి వరకు ఐదు విడుతల్లో ప్రభుత్వం 62.47 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ. 6404.7 కోట్లను ప్రభుత్వం జమ చేసింది. ఇక భూమి పరంగా చూసుకుంటే 106 లక్షల ఎకరాకు పంట సహాయం చేసినట్లు ప్రభుత్వం ప్రకటించింది.
మొత్తం తొమ్మిది రోజుల్లో 9 వేల కోట్లు రిలీజ్ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన సంగతి తెలిసిందే. ఎకరాలను చూడకుండా వ్యవసాయం చేసే ప్రతి రైతుకు రైతు భరోసా అందిస్తామని అన్నారు.

# జగన్... 'యోగాంధ్ర'లో పాల్గొని ఫ్రస్ట్రేషన్ తగ్గించుకో

పులివెందుల శాసనసభ్యుడు జగన్ రెడ్డి మానసిక పరిస్థితి సరిగా లేదని, ఆయన గంజాయి బ్యాచ్, ఉన్మాదులు, బెట్టింగులకు పాల్పడే నేరగాళ్లతో సమావేశమవుతున్నారని రాష్ట్ర రెవెన్యూ, స్టాంపులు %ఒ% రిజిస్ట్రేషన్ల శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తీవ్రస్థాయిలో విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 'యోగాంధ్ర' కార్యక్రమంలో పాల్గొంటే జగన్ రెడ్డిలో ఉన్న ఫ్రస్ట్రేషన్ కొంతైనా తగ్గుతుందని ఆయన హితవు పలికారు.
అల్లర్లు సృష్టించడం మానుకుని యోగాసనాలు వేస్తే మానసిక పరిస్థితి మెరుగుపడుతుందని మంత్రి సూచించారు. ఫ్రస్ట్రేషన్‌లో జగన్ రెడ్డి ఏది పడితే అది మాట్లాడుతున్నారని, "చంపేస్తాం, నరికేస్తాం" అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తున్న వైసీపీలోని కొందరు సైకోల చేష్టలను వ్యతిరేకించాల్సింది పోయి, చిరునవ్వుతో స్వాగతిస్తున్నారని అనగాని ఆరోపించారు. నెలకు ఒకరోజు ప్రజల్లోకి వచ్చి నానా బీభత్సం సృష్టించి, ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆయన అన్నారు. తెనాలికి వెళ్లి గంజాయి బ్యాచ్‌ను పరామర్శించడం, ఏడాది క్రితం చనిపోయిన వారిని ఇప్పుడు పరామర్శించడం వంటి పనులు చేస్తున్నారని, ఏదేదో మాట్లాడుతున్నారని విమర్శించారు. తన వల్ల కార్యకర్తలు ఇబ్బంది పడి మరణిస్తున్నా పట్టించుకోకుండా వెళ్లిపోతున్నారని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు.
ఎర్రగడ్డ పిచ్చి ఆసుపత్రిలో ఉండే రోగులకు ఉండే లక్షణాలన్నీ జగన్‌లో కనిపిస్తున్నాయని అనగాని సత్యప్రసాద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. 2024 ఎన్నికల్లో ప్రజలిచ్చిన తీర్పుతో జగన్ రెడ్డి మానసిక స్థితి దెబ్బతిన్నదని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో యావత్ ప్రపంచం మన వైపు చూసేలా 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని వైజాగ్‌లో ఘనంగా నిర్వహిస్తున్నామని మంత్రి గుర్తుచేశారు. జగన్ రెడ్డి ఇప్పటికైనా మించిపోయింది లేదని, వెంటనే యోగాంధ్రలో పాల్గొంటే ఆయన అసహనం కాస్తయినా తగ్గి, ఇలాంటి పిచ్చి చేష్టలు మానుకుంటారని ఆశిస్తున్నట్లు అనగాని సత్యప్రసాద్ తెలిపారు.

## 12 మంది మావోయిస్టుల లొంగుబాటు

- మొదటి పేజి తరువాయి

లొంగిపోయారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ బి.రోహిత్‌రాజు వివరాలు వెల్లడించారు. లొంగిపోయిన వారిలో డివిజనల్ కమిటీ సభ్యులు ఇద్దరు, ఏరియా కమిటీ సభ్యులు నలుగురు, పార్టీ సభ్యులు ఇద్దరు, మిలీషియా సభ్యులు ఇద్దరు, ఆర్‌పీసీ సభ్యులు ఇద్దరున్నారని తెలిపారు. లొంగిపోయిన మావోయిస్టులకు తక్షణ సాయంగా ఒక్కొక్కరికి రూ.25వేల చొప్పున మొత్తం రూ.3 లక్షలు అందజేశామన్నారు. క్యాడర్ల వారీగా రివార్డు నగదును వారి ఆధార్ కార్డులు, బ్యాంకు ఖాతాలను తీసుకుని మొత్తం రూ.26 లక్షలను చెక్కుల రూపంలో అందించనున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు.

# ఆ ఆరోపణలు నిరూపిస్తే రాజకీయాల నుంచి వైదొలుగుతా

- మొదటి పేజి తరువాయి

"కాళేశ్వరం అంశంలో నాపై అసత్య ఆరోపణలు చేస్తున్నారు. కమిషన్ విచారణ త్వరగా ముగుస్తుందన్న నమ్మకం లేదు. దీనిపై సీబీఐ విచారణ జరగాలి. కాళేశ్వరం ప్రాజెక్టుకు మరమ్మతులు చేసి ప్రజలకు నీళ్లివ్వాలి. ఆ ప్రాజెక్టు కేసీఆర్ నిర్మించింది కాదు.. ప్రాణహిత-చేవెళ్ల రీడిజైన్ చేసి కాళేశ్వరం కట్టారు. అన్ని సమీక్షల తర్వాతే దానిపై కొలిక్కి వచ్చాం" అని ఈటల తెలిపారు.

## ఎవరి ఆదేశాలతో ఫోన్ ట్యాపింగ్ చేశారు?

- మొదటి పేజి తరువాయి

అధికారులు గురువారం నాలుగోసారి విచారించారు. జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో జరిగిన ఈ విచారణ దాదాపు 8 గంటల పాటు సాగినట్లు తెలుస్తోంది.
ఈ కేసులో ఇప్పటికే పలువురు బాధితుల నుంచి సిట్ అధికారులు వాంగ్మూలాలు నమోదు చేసుకున్నారు. ముఖ్యంగా, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, పార్టీ అధికార ప్రతినిధి జైపాల్ రెడ్డి సహా మరికొందరు రాజకీయ నాయకులు
ఇచ్చిన వాంగ్మూలాలను ఆధారంగా చేసుకుని ప్రభాకర్ రావును పశ్చిమ మండల డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (డీసీపీ) విజయ్ కుమార్ నేతృత్వంలోని సిట్ బృందం లోతుగా ప్రశ్నించినట్లు సమాచారం. ప్రభాకర్ రావు బృందం సుమారు 618 మంది ఫోన్లను ట్యాప్ చేసినట్లు సిట్ ఇప్పటికే గుర్తించిన విషయం తెలిసిందే. బాధితులు ఇచ్చిన వాంగ్మూలాల ఆధారంగానే ప్రభాకర్ రావును ప్రశ్నిస్తున్నట్లు తెలుస్తోంది.మరోవైపు, ఇదే కేసులో నిన్న (బుధవారం) ప్రణీత్ రావును కూడా సిట్ అధికారులు సుదీర్ఘంగా విచారించారు. ప్రణీత్ రావు ఇచ్చిన వాంగ్మూలంలోని అంశాల ఆధారంగా కూడా ప్రభాకర్ రావును ప్రశ్నించినట్లు సమాచారం. ప్రణీత్ రావుకు ప్రభాకర్ రావు ఎలాంటి ఆదేశాలు ఇచ్చారు? ఎంతమంది ఫోన్లు ట్యాపింగ్ చేయాలని సూచించారు? అసలు ఎవరి ఆదేశాల మేరకు ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం మొత్తం నడిచింది? అనే కీలక కోణాల్లో సిట్ దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. ఈ విచారణ ద్వారా మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు.

## తెలంగాణ భవన నిర్మాణ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి

● తెలంగాణరాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిన్నరపు మహేందర్



**సి కె న్యూస్ జూన్ 19 గురువారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:**భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి గిన్నరపు మహేందర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో1996 చట్టం వచ్చి ఎండ్లు గడుస్తున్న కార్మికులకు అందని సంక్షేమ పథకాలు ఉపాధి, కనీస వేతనల చట్టాన్ని నిర్వీర్యం చేసిన గత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు .ఏండ్లు గడుస్తున్న కదలని పైల్లు

గత ప్రభుత్వాలు అమలు చేయలేని పైల్లన్ని నేటి ప్రభుత్వాలు కూడా ఇదే తంతును కొనసాగిస్తున్నాయి, కార్మికుల ఆశలు అడిఆశలు గా మారాయి. ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర గడిచిన అందని ద్రక్షలా వుంది. ఆఫీసుల చుట్టూ తిరుగుతూ అలసి పోతున్న లబ్ధి దారులు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్ లో ఉన్న పైల్ లన్ని వెంటనే లబ్ధి దారులకి అందే విధంగా చూడాలని ఆవేదన వ్యక్తం చేశారు. దుర్వినియోగం చేస్తున్న వేల కోట్ల రూపాయలు

సంక్షేమ బోర్డు లో వున్న వేల కోట్ల రూపాయలనీ పరీక్ష ల పేరిట గత ప్రభుత్వాలు చేసిన తప్పిదమే నేటి ప్రభుత్వాలు చేస్తున్నవి సంక్షేమ బోర్డు కి చైర్మన్ లేదు గత 11సంవత్సరాలు గా వారి ఇష్ట రాజ్యాంగ మారింది కరోనా కష్ట కాలం లో బోర్డు లో నుండి వేల కోట్ల రూపాయలని దుర్వినియోగం చేసింది కార్మికులకు అందలిసిన సంక్షేమ పథకాలు నేటికీ కూడా అమలు కి నోచుకోలేదు ఇన్ని పరీక్ష ల పేరిట ఏ ఒక్క కార్మికుడికి అయినా న్యాయం జరిగిందా ఒకవేళ అలా జరిగితే అధికారికంగా వెల్లడించగలరు కార్మికుల సొమ్మును వృథా చేస్తే మీకు పుట్టగతులు ఉండవనే విషయం గుర్తుంచుకోండి ఇప్పటికైనా కార్మికుల పేరిట పరీక్ష లని ఇంకా ఏ ఇతరేతర కార్యక్రమాలని నిలిపివేయాలని డిమాండ్ చేస్తున్నాం . స్పందించనిఅధికారులు

రెక్కాడితే గానీ డొక్కా నిండని కార్మికులు పొద్దంతా పని చేసుకుని చాలి చాలని బతుకులతో అర్థకాలి తో కొట్టుమిట్టాడుతూ కుటుంబాన్ని ఒక వైపు పిల్లల్ని ఒక వైపు వృత్తి నీ ఒక వైపు కుటుంబాన్ని నడిపించే పెద్దదిక్కు చనిపోయి కార్మికుల సంక్షేమానికి ఒక అండా వుంది అని నమ్మికొని పూర్తి భరోసా ప్రభుత్వం నుంచి రావలసిన సంక్షేమ పథకాల కోసం ఏళ్ల తరబడి ఆపిసుల చుట్టూ తిరుగుతూ విసికిపోయిన లబ్ధి దారులు ఎందరో లెక్కల్లో చెప్పలేము ఇన్ని రోజులు ఒక లెక్క ఇప్పుడు ఒక లెక్క ఇన్ని రోజులు కార్మిక లోకానికి ఒక మంత్రి కూడా లేదు ఇప్పుడు ప్రభుత్వం స్పందించి మంచి నాయకుణ్ణి కార్మిక శాఖ మంత్రి గా వివేక్ వెంకటస్వామిని నియమించడం మా కార్మిక లోకానికి ఎంతో శుభ సూచకం. మంత్రికి అభినందనలు శుభాకాంక్షలు తెలుపుతూ రానున్న దినాల్లో కూడా మా కార్మికుల పక్షాన నిలిచి మా సంక్షేమానికి పెద్దపీట వేయాలని కోరారు.

## ఏఐసీసీ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ జన్మదినం వేడుకలు ఘనంగా చేగుంట లో





**జూన్ 19 ( సీ కే న్యూస్ ) చేగుంట** :మన ప్రియతమ ఏఐసీసీ నాయకులు భారత రాజ్యాంగ సంరక్షకుడు పార్లమెంట్ సభ్యులు ప్రతిపక్ష నాయకులు శ్రీ రాహుల్ గాంధీ పుట్టిన రోజు సందర్భంగా దుబ్బాక అసెంబ్లీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ హుస్సేమ్ ఓద్దీన్ అద్వర్యం లో చేగుంట మండల హెడ్ క్వాటర్ లో చేగుంట ప్రభుత్వ హాస్పిటల్ లో పండ్ల పంపిణీ, వడియారం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో బుక్స్ పెన్ పంపిణీ, గాంధీ చౌరస్తా వద్ద కేక్ కటింగ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సిందం శశికాంత్ మరియు చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లివడ్ల నవీన్ కుమార్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్, ఉపాధ్యక్షులు బోయినీ శ్రీకాంత్, అసెంబ్లీ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బోల్ల ప్రశాంత్,మండల కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ మొజమీల్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సింలు ఎస్టి సెల్ అధ్యక్షులు ఫకీర్ నాయక్, సేవాదళ్ పూర్ర ఆగం సీనియర్ నాయకులు మైనారిటీ నాయకులు నదిమ్, అయిత పరంజ్యోతి, యువ నాయకులు సంద్రుగు శ్రీకాంత్, కన్యరాం సతీష్, నవీన్ నాయక్,జెల్సింగ్ నాయక్, బాస రాజు,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# కంచనపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన.

గ్రామ శాఖ అధ్యక్షులు రేసు బుచ్చిరెడ్డి మరియు కమిటీ సభ్యులు సమక్షంలో.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 19.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండమండల పరిధిలోని కంచనపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు రేసు బుచ్చిరెడ్డి లబ్ధిదారులతో కలిసి బుధవారం శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా ఇందిరమ్మ ఇళ్లను నిర్మించుకోవడం పేద ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారని అన్నారు, ఇళ్ళు మంజూరు అయిన ప్రతి ఒక్కరు వెంటనే నిర్మాణాలు చేపట్టాలని విడతల వారిగా ప్రభుత్వ నిబంధనల మేరకు ఐదు లక్షల రూపాయలు అందజేస్తుందని అన్నారు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో కంచనపల్లి గ్రామంలో మొదటి విడతగా 15 ఇళ్ల మంజూరు అయ్యాయని చెప్పారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ 200 యూనిట్ల లోపు ఇండ్లకు ఉచిత కరెంటు గ్యాస్ సబ్సిడీ పేదలకు సన్న బియ్యం పంపిణీ కొత్త రేషన్ కార్డులు ఇవ్వడం అనేక పథకాలు అమలు జరుగుతున్నాయని చెప్పారు ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ జక్క రాజేందర్ రెడ్డి గ్రామ నాయకులు మన్నెం నారాయణరెడ్డి నిమ్మారెడ్డి లక్ష్మీకాంతరెడ్డి జక్క రఘుపతి రెడ్డి రేసు కృష్ణారెడ్డి జక్క నరసింహారెడ్డి కొలిచెలిమి కావ్య హౌసింగ్ ఏఈ కిషన్ రెడ్డి గ్రామపంచాయతీ కార్యదర్శి సరిత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు మంచోజు వాణి కొలిచెలిమి నాగ పెద్దిటి శోభ చిట్యాల కృపారాణి గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## పల్లేర్ల గ్రామంలో పాల సంఘం ఎన్నికలు

**అధ్యక్షురాలిగా సోలిపురం మంజుల రంగారెడ్డి**



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండల పల్లెర్ల గ్రామ పాలసంఘ ఎన్నికలలో నూతన అధ్యక్షురాలిగా సోలిపురం మంజుల రంగారెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన డైరెక్టర్లు గా ఏనుగు మంజుల,సోలిపురం మంజుల లను ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమములో డైరెక్టర్లు పెసరికాయల జయమ్మ, సోలిపురం సువర్ణ,అంబోజు ఆండాలు, నాయిని పుష్ప,వంటిపేంటి లక్ష్మమ్మ,నాయిని రమ,బొల్లెపల్లి మహేశ్వరి, వస్తూపుల మరియమ్మ వేతన కార్యదర్శి పాలగాని పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## పండగ వాతావరణం ల ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపనలు



భూ పూజ కార్యక్రమాలలో పాల్గొన్న అన్నారుగూడెం మాజీ సర్పంచ్ మమత, మాజీ ఎంపీటీసీ సత్యవతి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు

భూమి పూజ ప్రారంభోత్సవంలో పాల్గొన్న అన్నారుగూడెం గ్రామపంచాయతీ సెక్రెటరీ వెంకటేశ్వర్లు

**తల్లాడ, జూన్, 19 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపన కార్యక్రమం అన్నారుగూడెం గ్రామంలో గురువారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో అన్నారుగూడెం మాజీ సర్పంచ్ మారెళ్ళ మమత, మాజీ ఎంపీటీసీ తుమ్మలపల్లి సత్యవతి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మలపల్లి రమేష్ మాజీ ఎంపిటిసి తాళ్ల జోసెఫ్, భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదలకు లబ్ధిదారులకు ఇల్లు మంజూరు చేశారని గుర్తు చేశారు. ఇల్లు మంజూరు చేసిన ఖమ్మం జిల్లా మంత్రులు బట్టి విక్రమార్క గారికి , పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారికి, తుమ్మల నాగేశ్వరరావు గారికి ప్రత్యేకించి సత్తుపల్లి నియోజకవర్గం లో జిల్లా మంత్రుల సహకారంతో పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడంలో ఎంతగానో కృషి చేసిన సత్తుపల్లి శాసన సభ్యురాలు మట్ట రాగమయి దయానంద్ గారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో ఇల్లు లేని పేదలకు, లబ్ధిదారులకు రెండో విడతలో ఇల్లు మంజూరు చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ వెంకటేశ్వర్లు, దొడ్డ వెంకటయ్య, గొడ్ల కిసింది, కొంగల యాకోబు, బొడ్డు తిరుపతి రావు, జగన్,రజిని వెంకటయ్య,రాకేష్ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు, పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు, యువకులు భారీగా పాల్గొన్నారు

## కొత్తపల్లి లక్ష్మి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**తల్లాడ/ జూన్ 19/ సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:** తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామానికి చెందిన కొత్తపల్లి రాములు సతీమణి, కొత్తపల్లి లక్ష్మి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న అన్నారుగూడెం కాంగ్రెస్ పార్టీ నాయకులు మారెళ్ల మల్లికార్జునరావు తుమ్మలపల్లి రమేష్ లక్ష్మి కి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కుటుంబానికి అన్నివేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వారి వెంట దుగ్గిన్ని గోపయ్య, పునాటి సత్యం నున్న సందీపులు, దొడ్డ వెంకటయ్య, పోస్ట్మాన్ శంకర్రావు జర్నలిస్ట్ విజయ్, ఇసనపల్లి లక్ష్మణ్, నరసింహారావు డ్రైవర్ కృష్ణ, కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు

## ఇంటర్నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్ లో విద్యార్థుల ప్రతిభ



**పలమనేరు జూన్ 19 సి కె న్యూస్:** పలమనేర్ లోని శ్రీ చైతన్య పాఠశాలలో, ఐ ఎన్ టి ఎస్ ఓ సెకండ్ లెవెల్ ప్రతిభా పోటీల్లో, విద్యార్థులు ప్రతిభ చాటినట్లు, ప్రిన్సిపల్ వి సుభాని తెలిపారు.ఈ మేరకు విద్యార్థులకు గురువారం అభినందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ...విద్యార్థి రమ్యశ్రీ గ్రాండ్ షిఫ్ట్ పొందగా, డివి.తేజేష్ రెండవ స్థానంలో నిలిచారన్నారు, 150 మంది బంగారు పతకాలు సాధించారని తెలిపారు.అనంతరం ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో, ఆర్ ఐ చక్రధర్, కోఆర్డినేటర్ రవి, ప్రిన్సిపల్ వి సుభాని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ నాగోల్ శుభం గార్డెన్ లో జరిగిన

**పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సన్మాన సభ**



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :** కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర నాయకులు అనంతల ఎల్లారెడ్డి కొణిదల నరేష్ ఎర్ర వీరయ్య యాదాద్రి భువనగిరి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు ధరణికోట నరసింహ మచ్చ ఉపేందర్ లోడీ ధనంజయ సింగారం రమేష్ సింగం కర్ణాకర్ మహిళా నాయకురాలు పద్మ రజిత నాగరాణి పాల్గొన్నారు


# మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలి.....!

● మహిళా రక్షణ కోసం ప్రత్యేక చట్టాలను రూపొందించాలి.
● ఐద్వా జిల్లా అధ్యక్షురాలు డి సీతాలక్ష్మి
● ఐద్వా భద్రాచలం పట్టణ విస్తృత స్థాయి సమావేశం.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 19,**దేశంలో రాష్ట్రంలో రోజురోజుకీ మహిళలపై దాడులు అంతకంతకు పెరిగిపోతున్నాయని మహిళా రక్షణ కోసం ప్రత్యేక చట్టాలను రూపొందించి యువతులపై మహిళలపై దాడులు చేసే వారిని కఠినంగా శిక్షించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు డి సీతాలక్ష్మి డిమాండ్ చేశారు. గురువారం స్థానిక చంద్రరావు భవనంలో ఐద్వా సీనియర్ నాయకురాలు నాదెండ్ల లీలావతి అధ్యక్షతన జరిగిన భద్రాచలం పట్టణ విస్తృతస్థాయి జనరల్ బాడీ సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో మోదీ అధికారం చేపట్టాక మహిళలను వంటింటికే పరిమితం చేయాలన్న విధానాలతో ముందుకెళ్తున్నారని ఆరోపించారు. మనువాదాన్ని ముందుకు తీసుకొస్తూ మహిళా హక్కులను కాలరాస్తున్నారని అన్నారు. కేంద్రంతో పాటు తెలుగు రాష్ట్రాలలో కూడా మహిళలపై దాడులు వివక్షత రోజురోజుకి పెరిగిపోతున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. పక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం లోని మహిళను చెట్టు కట్టేసి దాడి చేసిన సంఘటన చోటు చేసుకుందని గుర్తు చేశారు. మహిళల పై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం రాజీలేని పోరాటం నిర్వహిస్తుందని అన్నారు. మహిళా సమస్యలపై పోరాటాలను ఉధృతం చేసేందుకు సంఘం బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. పట్టణ వ్యాప్తంగా అన్ని వార్డులలో మహిళా కమిటీలను ఏర్పాటు చేయాలని చట్టాలపై అవగాహన కల్పిస్తూ వారిని చైతన్య పరచాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు జీవనజ్యోతి పట్టణ కార్యదర్శి సక్కుబాయి కనక శ్రీ ఎం సుబ్బలక్ష్మి జి నాగలక్ష్మి తో పాటు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# గిరిజన చట్టాలను తుంగలో తొక్కుతూ అక్రమ నిర్మాణాలు.







- ఆగినట్టే ఆగి ఊపందుకున్న జి ప్లస్ త్రీ నిర్మాణం
- నోటీసులు ఇచ్చిన ఆగని జి ప్లస్ త్రీ నిర్మాణలు
- నోటీసులు అందజేస్తే నిర్మాణాలు ఆగిపోతాయా ?
- మమ్మల్ని ఎవరూ ఏమీ చేయలేరు అంటూ అక్రమ నిర్మాణాలు
- జి ప్లస్ త్రీ అక్రమ నిర్మాణాలకు సహకరిస్తున్నది ఎవరు ?

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),జూన్ 19,**కొత్తగూడెం నియోజకవర్గం లక్ష్మీదేవి పల్లి మండలంలో నేషనల్ హైవే రోడ్డు ప్రక్కన జి ప్లస్ త్రీ అక్రమ నిర్మాణాల జోరు నోటీసులు అందజేసినప్పటి కీ గిరిజన చట్టాలను తుంగలో తొక్కుతూ లక్ష్మీదేవి పల్లి పంచాయతీ పరిధిలో ప్రధాన రహదారి ప్రక్కన అక్రమ జి ప్లస్ త్రీ నిర్మాణాలు ఊపందుకున్నాయి. నెలరోజుల క్రితం పనులను నిలుపుదల చేసిన అధికారులు .. పట్టపగలే పైన కవర్లు తొలగించి నిర్మాణాలు చేస్తుంటే కంటపడకపోవడం ఆశ్చర్యాన్ని గురిచేస్తుంది.నోటీసులు అందజేశాం అంటూ చేతులు దులుపుకుంటున్న పంచాయతీ అధికారులు. నోటీసులు అందజేస్తే నిర్మాణాలు ఆగిపోతాయా ? అక్రమ నిర్మాణం అని తెలిసి నోటీసులు అందజేసి చేతులు దులుపుకుంటే ఎలా వాటిని ఆపే అధికారం ఎవరికి లేదా ? అక్రమ నిర్మాణాలని ఆపాల్సిన అధికారులు వారికి అండగా నిలుస్తూ జి ప్లస్ త్రీ నిర్మాణం పూర్తయ్యే వరకు సహకరిస్తున్నారు. అనడంలో ఎటువంటి సందేహం లేదు. అన్నపురెడ్డిపల్లి చుంచుపల్లి మండల పరిధిలో ఇంత పెద్ద అక్రమ నిర్మాణం జరుగుతున్న ఎంపీ ఓ కు కానీ పంచాయతీ కార్యదర్శి కానీ కనిపించ లేదంటారా లేదా ఇంకా ఏమైనా జరిగింటుందా అని చర్చించుకుంటున్న ప్రజలు. జి ప్లస్ త్రీ అక్రమ నిర్మాణానికి సహకరించుతున్న ఎంపీ ఓ పంచాయతీ కార్యదర్శిల పై చర్యలు తీసుకోవాలనీ కోరుతున్న ప్రజలు. అనుమాతులు లేకుండా నిర్మాణం మొదలుపెట్టిన మొదలుకొని జి ప్లస్ త్రీ నిర్మాణం పూర్తికావచ్చేవరకు అనగా కొన్ని నెలలుగా నిర్మాణం జరుగుతున్న అడ్డుకోకుండా నోటీసులు అందజేశాము అంటూ కాలయాపన చేస్తున్నారు తప్ప పనులు ఆపలేకపోతున్నా. పంచాయతీ మండల అధికారులు . ప్రధాన రహదారుల ప్రక్కనే జి ప్లస్ త్రీ నిర్మాణాలు కొనసాగుతున్న అధికారుల కంటపడకపోవడం పలు అనుమానాలకు దారితీస్తుంది.మండల పంచాయతీ అధికారులు చేయవలసిన పనులు చేయకుండా జి ప్లస్ త్రీ అక్రమ నిర్మాణాలకు సహకరిస్తూ వారి నిర్మాణ పనులన్నీ పూర్తయ్యే విధంగా సహకరిస్తున్నారు అనడంలో ఎటువంటి సందేహమే లేదు. దాదాపు నెల రోజులు కట్టడాలు నిలుపుదల చేసిన అధికారులు. మరి ఏమి జరిగిందో ఏమో ఇంతకుముందు నిర్మాణాలకు అడ్డుగా కవర్ కప్పి పనులు చేసిన వారు ఈరోజు పైన కవర్లు తొలగించి పనులు చేస్తున్నారంటే ఏమిటి. ఇప్పటికైనా అధికారులు స్పందించి జి ప్లస్ త్రీ నిర్మాణాలను నిలుపుదల చేయవలసిందిగా కోరుతున్న ప్రజలు.

## పల్లె దవాఖాన ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి...

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- అంగన్వాడిలో పిల్లలకు బోధన పకడ్బందీగా జరగాలి
- పిల్లల ఎదుగుదలను ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలి
- ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం గ్రామంలోని పల్లె దవాఖాన, అంగన్వాడీ సెంటర్ లను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జూన్ -19:**పల్లె దవాఖాన ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.

గురువారం జిల్లా కలెక్టర్, ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం గ్రామంలోని పల్లె దవాఖానా, అంగన్వాడీ సెంటర్ ను తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పల్లె దవాఖాన ద్వారా ప్రజలకు, గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న వైద్య సేవలు, పల్లె దవాఖానలో ఔషధ వివరాలను అడిగి తెలుసుకొని, పల్లె దవాఖానాలో బీపి చెక్ చేయించుకున్నారు. తనిఖీ సమయంలో ఏ.ఎన్.ఎం. సెలవులో ఉన్నారని ఆశాలు చెప్పగా, సెలవు విషయం డి.ఎం.హెచ్.ఓ. కు ఫోన్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. గర్భిణీ స్త్రీలకు టీకాలను సకాలంలో అందించాలని సూచించారు. దవాఖానాలో ఉన్న మందుల నిల్వలను పరిశీలించారు.

అనంతరం జిల్లా కలెక్టర్ ఏదులాపురం అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. పిల్లల అటెండెన్స్, స్టాఫ్ వివరాలను అడిగి తెలుసుకొని పిల్లలకు అందించే గుడ్లు, బాలామృతం స్టాక్ వివరాలను పరిశీలించారు. కోడి గుడ్లు నాణ్యత పరిశీలించి స్టాక్ తీసుకోవాలని అన్నారు. పిల్లల ఎదుగుదలను ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలని అన్నారు. పాఠ్య పుస్తకాలు, ఏక రూప దుస్తులు వచ్చాయా అని అడిగి తెలుసుకున్నారు.

ఈ తనిఖీ సమయంలో ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ ఏ. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం రూరల్ మండలం తహసీల్దార్ రాంప్రసాద్, పల్లె దవాఖాన ఆశాలు సి.హెచ్. జానమ్మ, వి.కళావతి, అంగన్వాడీ టీచర్ ఎం. దుర్గమ్మ, ఆయా తిరుపతమ్మ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల ఖాతాల్లో 301 కోట్ల 31 లక్షల రైతు భరోసా నిధులు జమ..

### జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జూన్ 19:**రైతుల ఖాతాల్లో 301 కోట్ల 31 లక్షల రైతు భరోసా నిధులు జమ చేసామని జిల్లా వ్యవసాయ అధికారి డి. పుల్లయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

జిల్లాలో 3 లక్షల 53 వేల 794 మంది రైతుల ఖాతాల్లో మొత్తం 436 కోట్ల 84 లక్షల 65 వేల 365 రూపాయలు జమ చేయాల్సి ఉండగా ఇప్పటివరకు 3 లక్షల 6 వేల 920 మంది రైతులకు 301 కోట్ల 31 లక్షల 64 వేల 598 రూపాయలను రైతు భరోసా వానాకాలం-2025 క్రింద రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు వ్యవసాయ అధికారి తెలిపారు.

## పంచాయతీల అభివృద్ధి సమగ్రంగా అంచనా వేసేందుకు పంచాయతీ అడ్వాన్స్మెంట్ ఇండెక్స్ పై అవగాహన అవసరం.




- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 19,**పంచాయతీ అభివృద్ధి సూచిక ( పి ఎ ఐ 2.0)లో పేర్కొన్న అంశాలపై గురువారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారులు , మండల పంచాయతీ అధికారులు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిధి గా పాల్గొన్నారు.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ పంచాయతీ అడ్వాన్స్మెంట్ ఇండెక్స్ అనేది కేవలం ఒక ర్యాంకింగ్ సూచిక కాదని, గ్రామీణ అభివృద్ధిని మలుపుతిప్పే ఒక ప్రణాళికాత్మక మార్గదర్శక పద్ధతి. ఈ సూచిక ద్వారా గ్రామ పంచాయతీల ప్రదర్శనను వివిధ పారామీటర్లలో అంచనా వేయవచ్చు. విద్య, ఆరోగ్యం, తాగునీరు, పారిశుద్ధ్యం, పర్యావరణం, డిజిటల్ లావాదేవీలు, మహిళా భాగస్వామ్యం వంటి విభిన్న అంశాల్లో పంచాయతీల స్థితిగతులు అర్థమవుతాయి అని పేర్కొన్నారు.కాబట్టి అందరు అధికారులు జాగ్రత్త వహించాలని సూచించారు. అనంతరం కలెక్టర్ స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ పోస్టర్లను ఆవిష్కరించి అన్ని మండలాలకు ఈ సర్వే ను అన్ని పంచాయతీలు మరియు గ్రామాలలో విస్తీర్ణంగా ప్రచారం చేయాలని మరియు సిటిజన్ ఫీడ్బ్యాక్ మొబైల్ యాప్ ద్వారా ఇవ్వాలని కోరినారు. వరదల పట్ల అందరూ అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని, ఆపద సమయం లో అవసరమైన టార్చ్ లైట్లు, రోప్లు అందుబాటులో ఉంచుకోవాలని అధికారులకు సూచించారు. రైతులకు మునగ సాగు, ఫామ్ పౌండ్స్ నిర్మాణం, అజోల్ల పెంపకం తదితరు వాటి పైన అవగాహన కల్పించాలని సూచించారు. ఈ శిక్షణలో గ్రామీణాభివృద్ధికి సంబంధించి తొమ్మిది ప్రధాన అంశాలపై వివరంగా అవగాహన కల్పించారు. పేదరికం లేని మరియు మెరుగైన జీవనోపాధి పంచాయతీ, ఆరోగ్యకరమైన పంచాయితీ, బాలల స్నేహపూర్వక పంచాయతీ, తగినంత నీరు ఉన్న పంచాయతి, క్లీన్ అండ్ గ్రీన్ పంచాయతీ, పంచాయతీలలో స్వయం సమృద్ధి మౌలిక సదుపాయాలు,సామాజికంగా న్యాయం మరియు సామాజికంగా భద్రత కలిగిన పంచాయతీ, సుపరిపాలనతో పంచాయతీ, మహిళా అనుకూల పంచాయతీ లపై గ్రామ స్థాయిలో మొత్తం 147 సూచికలు (బైనరీ %-% 65, న్యూమరిక్ - 82)పై శిక్షణ శిక్షణ ద్వారా అధికారులకు పంచాయతీ అభివృద్ధి సూచిక అమలు విధానాలపై అవగాహన కల్పించారు.

జాతీయ స్థాయిలో మన జిల్లా గ్రామాలు ముందంజ లో ఉండేలా చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ నాగలక్ష్మి , జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి,విద్య శాఖ అధికారి వెంకటేశ్వరచారి, జిల్లా అధికారులుఅన్ని మండలాల ఏం పి డి ఓ లు, ఎంపీఓలు, ఏపీవోలు మరియు ప్రతి మండలం నుంచి ఇద్దరు పంచాయతీ కార్యదర్శులు మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను లబ్దిదారులు త్వరగా నిర్మించుకోవాలి...

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- 4 విడతల్లో 5 లక్షల రూపాయలు లబ్దిదారుల ఖాతాలో జమ
- ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఇసుక సమస్య రాకుండా చర్యలు
- ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు నిర్మించుకుంటున్న ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించిన జిల్లా కలెక్టర్

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జూన్ -19:**ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లను లబ్దిదారులు త్వరగా నిర్మించు కోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్, ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం గ్రామంలో పర్యటించి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు నిర్మించుకుంటున్న ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. లబ్ధిదారులు మేళ్ళచెరువు వెంకమ్మ, గరిక రాధ లతో మాట్లాడి నిర్మాణ సమయంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఇతర వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇంటి నిర్మాణం వేగంగా చేసుకుంటే ప్రభుత్వం నుంచి నిధులు వస్తాయని అన్నారు. బేస్మెంట్ వరకు పనులు పూర్తయితే ప్రభుత్వం లబ్ధిదారుల ఖాతాలో లక్ష రూపాయలు జమ చేస్తుందని కలెక్టర్ తెలిపారు. 4 విడతల్లో మొత్తం 5 లక్షల రూపాయలు ప్రభుత్వ సహాయం అందుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో ఎటువంటి సమస్యలు వచ్చిన వెంటనే తెలియజేయాలని అన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక సమస్య రాకుండా కూపన్ ద్వారా ఇసుక ఉచితంగా సరఫరా చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు రావద్దని కలెక్టర్ ఆదేశించారు.

ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస రెడ్డి, ఖమ్మం రూరల్ మండలం తహసీల్దార్ రాంప్రసాద్, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.



## రూ. 7700.87 కోట్లు రుణ ప్రణాళిక.

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.
- 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ. 7700.87 కోట్లు.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 19,** లక్ష్య సాధనకు బ్యాంకర్లు సహకరించాలి అని కలెక్టర్ కోరారు. గురువారం ఐడిఓసి కార్యాలయం సమావేశం మందిరం లో బ్యాంకర్లు, జిల్లా అధికారులతో కలెక్టర్ జితేష్ వి. పాటిల్ డీసీసీ, డీఎల్ఆర్సీ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వార్షిక రుణ ప్రణాళికను ఖరారు చేశారు. అలాగే గత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రైతులకు రుణాల పంపిణీ, స్వయం సహాయక సంఘాల రుణాలు, రికవరీ, పీఎం జీపీవై రుణాలు, ఎస్సీ, బీసీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖల పథకాలకు సంబంధించి రుణ లక్ష్య పురోగతిపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, జిల్లాలో వివిధ ఆర్థిక మద్దతు పథకాల లక్ష్యసాధనకు రుణాలు అందించడంలో బ్యాంకర్లు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. 2024-25 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 2024 నుంచి మార్చి 2025 వరకు రూ. 5242.49 కోట్ల కు గాను 3960.63 కోట్లు రుణాలను మంజూరు చేసినట్లు తెలిపారు. వివిధ పథకాల్లో మంజూరైన రుణాల రికవరీపై శ్రద్ధ వహించాలని కోరారు. యువతకు ఉపాధి కల్పించే విషయంలో చొరవ చూపాలని బ్యాంకర్లకు సూచించారు. అనంతరం 2025-26 ఆర్థిక సంవత్సరం వార్షిక రుణ ప్రణాళికను రూ.7700.87 కోట్లతో కలెక్టర్ ఆవిషరించారు.

వ్యవసాయ అవసరాల కోసం రూ.3838.00 కోట్లు ఎంఎస్ఎంఈ కింద రూ.847.80 కోట్లు, ఇతర రంగాలకు రూ.4,883.99 కోట్ల రుణాలుగా బ్యాంకర్లు అందజేయాలని కోరారు. రుణాల కోసం బ్యాంకులకు వచ్చే రైతులకు తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు ఆర్జించే పంటల సాగుపై అవగాహన కల్పించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న రైతు వేదిక వద్ద బ్యాంకు వారు శిబిరాలు ఏర్పాటు చేసి రైతులకు రుణ సహాయం కల్పించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, లీడ్ బ్యాంకు మేనేజర్ రామిరెడ్డి, పరిశ్రమల శాఖ మేనేజర్ తిరుపతయ్య, పశు సంవర్ధక శాఖ డిడి వెంకటేశ్వర్లు మరియు అన్ని బ్యాంకుల మేనేజర్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కేన్సర్ వ్యాధి నిర్ధారణ, చికిత్సా శిబిరములు కరపత్రాలు, బ్యానర్ విడుదల చేసిన జిల్లా కలెక్టర్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 19,**ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మారుతి నర్సింగ్ కాలేజ్, లయన్స్ క్లబ్, వికాస తరంగిణి భద్రాచలం వారి ఆధ్వర్యంలో ఎస్ఆర్ఎఐ వాసవి అసోసియేషన్ యుఎస్ఏ వారి సహకారంతో ఉచిత కేన్సర్ వ్యాధి నిర్ధారణ, చికిత్సా శిబిరములు నిర్వహించబడుచున్నవి.

ఈ ఆరోగ్య శిబిరముల గురించి జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ తన కార్యాలయంలో కరపత్రములు, బ్యానర్లు గురువారం విడుదల చేసినారు.

ఈ ఆరోగ్య శిబిరము భద్రాచలంలోని మారుతి నర్సింగ్ నర్సింగ్ కాలేజి, భద్రాచలం నందు ది.29.06.2025న ఆదివారం మరియు 30.06.2025న సోమవారం దుమ్ముగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించబడునని తెలిపినారు.

ఈ శిబిరములో కేన్సర్ లక్షణాలు గల వారికి ప్రఖ్యాతి చెందిన కేన్సర్ వ్యాధి చికిత్సలో నిపుణులైన యంఎన్ జె కేన్సర్ ఆసుపత్రి హైదరాబాద్ 1000 పడకల ఆసుపత్రి వారి బృందముతో పాటు భద్రాచలంకు చెందిన స్త్రీల వైద్య నిపుణురాలు డా.వి. జయభారతి, సర్జికల్ ఆంకాలజిస్టు డా.ఎం. మధుమోహన్ రెడ్డి నిపుణులైన వైద్యులచే నిర్వహించబడును.

ఈ శిబిరములో ఉచితంగా పరీక్షలు చేసి ఆరోగ్యశ్రీ ఉన్న వారికి ఆ పథకం ద్వారా ఉచితంగా వైద్య సేవలందించబడునని, ఈ శిబిరం నిర్వహించుటకు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సహకారం, సలహాలతో నిర్వహించబడుతుందని రెడ్ క్రాస్ జిల్లా కో-ఆర్డినేటర్ డా ఎస్.ఎల్. కాంతారావు వారికి ధన్యవాదాలు తెలిపినారు.

ఈ సదాకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగ పర్చుకొనగలరని రెడ్ క్రాస్ జిల్లా కో-ఆర్డినేటర్ డా.ఎస్.ఎల్.కాంతారావు, వై. సూర్యనారాయణ, ఎ.జగదీష్, బి. రాజారెడ్డి, డా.ఎ.బి. సుబ్బరాజు, డా యం.మోహన్రావు, వి.కామేశ్వరరావు, డా జివివి సుదర్శన్ రావు, గట్టు వెంకటాచారి, డా.ఎ పి. రాజశేఖర్, లయన్ కమలా రాజశేఖర్, పాకాల దుర్గా ప్రసాద్, డా భాను ప్రసాద్ తదితరులు కోరినారు.

## ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి క్యాంప్ కార్యాలయంలో.. ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

- కేక్ కట్ చేసిన డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ళ, మాజీ ఎమ్మెల్సీ బాలసాని, కాంగ్రెస్ జిల్లా నేత కొప్పుల చంద్రశేఖర్, తదితరులు
- అధిక సంఖ్యలో పాల్గొన్న పార్టీ నాయకులు, శ్రేణులు




**సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం:** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్ సభా పక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను గురువారం ఖమ్మంలోని గట్టయ్య సెంటర్ లో గల ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి పార్టీ జిల్లా అధ్యక్షులు పువాళ్ళ దుర్గాప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ హాజరై కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా.. వారు మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ నిజమైన దార్శనికుడని, దేశ ప్రజల సంక్షేమానికి నిరంతరం పోరాడే సైనికుడని తెలిపారు. త్యాగధనుల కుటుంబపు ఆశా కిరణమని, అందరి శ్రేయస్సు మన ప్రియతమ నేత లక్ష్యమని పేర్కొంటూ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో..: జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు, టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యులు, కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు, మహిళా, అనుబంధ సంఘాల నేతలు, యువజన కాంగ్రెస్ జిల్లా బాధ్యులు యడ్లపల్లి సంతోష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళ సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

- రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు
- మహిళా పక్షపాతి కాంగ్రెస్
- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య



**సికే న్యూస్ ప్రతినిధి ఖమ్మం:** మహిళల అభివృద్ధి,సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు తెలిపారు. గురువారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో జిల్లా మహిళా కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆమె హాజరై మాట్లాడారు. గత ప్రభుత్వం మహిళల పట్ల చిన్నచూపు చూసేదని కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు తోడ్పాటు నిస్తుందని అన్నారు. ఆనాది నుండి కాంగ్రెస్ మహిళా సంక్షేమానికే ప్రాధాన్యత నిస్తుందని అన్నారు.అనంతరం జిల్లా మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వంతో లో మహిళలు ధైర్యంగా ఆత్మగౌరవంతో బతకవచ్చని అన్నారు. గత ప్రభుత్వంలో రాష్ట్రంలో మహిళలపై ఎన్నో దాడులు అవమానాలు చూసామని అన్నారు. మహిళా పేరు మీదనే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నది ఏకైక కాంగ్రెస్ పార్టీనే అని అన్నారు. అనంతరం రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి, జై బాపు జై భీమ్ జై సంవిదాన్ అభియాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర నిర్వహించినారు, అదే విధంగా ఖమ్మం నగరంలో మహిళా కాంగ్రెస్ కార్యకర్త గుంటి భవాని ఇంటి దగ్గర సన్న బియ్యంతో అన్నం వండి తిన్నారు.

ఈ కార్యక్రమంలో వీరితోపాటు రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు దుంపా రూప, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జాను, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ కార్యదర్శి కుమారి, కొత్తగూడెం భద్రాద్రి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న , దామా స్వరూప,బిక్కసాని స్వరూప, దేవత్ దివ్య, కొత్తపల్లి పుష్ప, ఊరుకొండ చంద్రిక,అన్నపూర్ణ, కె సుగుణ, సుగుణ, ప్రతిభారెడ్డి, లక్ష్మీ, నీలవేణి, రమాదేవి తదితర నాయకులు పాల్గొన్నారు.

## భూ భారతి నిబంధనల ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి కృషి...

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ఏదులాపురం చెరువు హద్దులు నిర్ధారించి కబ్జాకు గురికాకుండా కాపాడాలి
- ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సు కార్యక్రమాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జూన్ -19:** భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.

గురువారం జిల్లా కలెక్టర్, ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో దరఖాస్తు స్వీకరణ ప్రక్రియను పరిశీలించి నేరుగా దరఖాస్తులను తీసుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ రెవెన్యూ సదస్సు లో భూ సమస్యలపై వచ్చే దరఖాస్తులను భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. పాస్ బుక్ ల కోసం వచ్చిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, సర్వేయర్ ద్వారా పకడ్బందీ సర్వే నిర్వహించి సమస్యలను పరిష్కరించాలని సూచించారు.

ఏదులాపురం చెరువు కబ్జాపై ఫిర్యాదులు వస్తున్నాయని, వెంటనే సర్వే చేసి కబ్జా కాకుండా ఏదులాపురం చెరువు హద్దులు ఏర్పాటు చేయాలని, చెరువు ప్రక్కన వాక్ వే ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ ను ఆదేశించారు.

అనంతరం జిల్లా కలెక్టర్ ఏదులాపురం చెరువు, మిషన్ భగీరథ ఇన్ టేక్ వెల్ కం పంప్ హౌస్ ను పరిశీలించారు. రాబోయే 10 నుంచి 20 సంవత్సరాల కాలానికి ఉపయోగపడేలా చెరువు పరిసర ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. చెరువు పరిసరాల్లో మొక్కలను నాటి మంచి నీడ నిచ్చే విధంగా చెట్లను పెంచాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ ఏ. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం రూరల్ మండలం తహసీల్దార్ రాంప్రసాద్, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

## పేదల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ప్రజా ప్రభుత్వ పాలన ...



- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- రైతు భరోసా నిధులు మూడు, నాలుగు రోజుల్లో పూర్తి స్థాయిలో జమ
- కూసుమంచి మండలంలో పర్యటించి పలు రోడ్లు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రివర్యులు పొంగులేటి, కార్యక్రమాల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జూన్ -19:** పేదల సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా ప్రజా ప్రభుత్వ పాలన సాగుతోందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం మంత్రివర్యులు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి కూసుమంచి మండలంలో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసారు.

ఈ సందర్భంగా మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నర్సింహులగూడెం గ్రామంలో నర్సింహులగూడెం నుండి గైగోళ్లపల్లి వరకు 2 కోట్ల 51 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. గ్రామంలో అంతర్గత సిసి రోడ్డు నిర్మాణ పనులకు 60 లక్షలు, ఎత్తిపోతల పథకం మరమ్మత్తుల కోసం 60 లక్షలు మంజూరు చేశామని, ఇండ్లపై హై టెన్షన్ విద్యుత్ వైర్లు ఉండకుండా కార్యాచరణ ప్రారంభించామని అన్నారు.

పుర్య తండా గ్రామంలో పుర్య తండా నుండి ఆర్ అండ్ బీ రోడ్డు వరకు 76 లక్షల రూపాయలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. ఈ తండాలో 21 సిమెంట్ రోడ్లను 45 లక్షల రూపాయలతో నిర్మించుకున్నామని అన్నారు.

హైత్యతండలో జెడ్పీ రోడ్డు నుంచి హైత్యతండా వయా చింతల తండా వరకు కోటి 10 లక్షలతో బీటి రోడ్డు నిర్మాణ పనులకు, పోచారం గ్రామం ఎస్సీ ప్రాంతంలో 20 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. పోచారం గ్రామంలో ఇందిరమ్మ ప్రభుత్వం 3 బీటి రోడ్లు 4 కోట్ల 89 లక్షలతో నిర్మిస్తున్నదని అన్నారు.

కూసుమంచి గ్రామం ఎస్సీ ప్రాంతంలో 38 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని, ఇదే గ్రామంలో కోటి 20 లక్షలతో ఇప్పటికే వివిధ అంతర్గత రోడ్లను నిర్మించామని మంత్రి తెలిపారు. కూసుమంచి నుంచి అనేక గ్రామాలకు లింక్ రోడ్లు ఇవ్వడం జరిగిందని, రావిచెట్టు తండా వరకు ఒక కోటి 65 లక్షలతో రోడ్డు నిర్మాణానికి, 50 లక్షల రూపాయలతో షాదీ ఖానా, 7.5 లక్షలతో ఎస్సీ కమ్యూనిటీ హాల్, 9 లక్షలతో త్రాగునీటి పనులు పూర్తి చేశామని అన్నారు.

ప్రజల దీవేనెలతో రాష్ట్రంలో సంవత్సరంన్నర క్రితం ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, గత పాలకులు అమలు చేసిన మంచి పథకాలను కొనసాగిస్తూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు.

పేద ప్రజలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఉగాది నుండి రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డుల జారీ, రేషన్ కార్డులో కొత్త సభ్యుల చేరిక, ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, గురుకులాల్లో డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్స్ చార్జీలు 200 శాతం పెంపు, మహిళలకు ఆర్టిసి బస్సులో ఉచిత బస్ ప్రయాణం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు.

రైతు భరోసా పథకం క్రింద పెట్టుబడి సహాయం ఎకరానికి 10 వేల నుంచి 12 వేల రూపాయలకు ఇచ్చే కార్యక్రమం గత 3 రోజుల క్రితం సీఎం చేతుల మీదుగా ప్రారంభించామని, రాబోయే మూడు, నాలుగు రోజులలో పూర్తి స్థాయిలో రైతుల ఖాతాలో డబ్బులు జమ అవుతాయని అన్నారు. గత పాలకులు 10 సంవత్సరాలలో రైతులకు 17 వేల కోట్ల రుణ మాఫీ చేస్తే ప్రజా ప్రభుత్వం ఏడాది కాలంలోనే దాదాపు 21 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి 2 లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేసిందని, సన్న వడ్లకు క్వింటాళ్ కు 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు.

ప్రతి సంవత్సరం ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ఉంటుందని, నిరంతర ప్రక్రియగా ఇందిరమ్మ ఇండ్ల పథకం కొనసాగుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు నాలుగు విడతలో 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందుతుందని అన్నారు.

అంతకుముందు మంత్రి, కూసుమంచి కి మంజూరైన ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణ స్థలాన్ని, జిల్లా కలెక్టర్ తో కలిసి పరిశీలించారు.

ఈ కార్యక్రమాల్లో పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, ఆర్ అండ్ బి ఇఇ యుగంధర్, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నిస్వార్ధ శ్రామికుడు రాహుల్ గాంధీ

- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు దుర్గా ప్రసాద్
- డిసిసి లో ఘనంగా రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు




**సికే న్యూస్ ప్రతినిధి ఖమ్మం:** జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో లోక్ సభ పక్షనేత ఏ ఐ సి సి అగ్రనేత శ్రీ రాహుల్ గాంధీ గారికి 55 వ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మాజి శాసనమండలి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు,బాలసాని లక్ష్మీనారాయణ, ఖమ్మం అగ్రికల్చర్ మార్కెట్ చైర్మన్ యరగర్ల హనుమంతరావు , జిల్లా కాంగ్రెస్ అనుబంధ సంఘ అద్యక్షులు, నగర కాంగ్రెస్ కమిటి అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్పొరేటర్లు, మరియు శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచినారు.

ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ.......

దేశం కోసం తన నానమ్మ ని పోగొట్టుకున్నాడని కానీ ఆ నానమ్మ నుండి వొచ్చిన మొండి పట్టుదలని పోగొట్టుకోలేదు అని అన్నారు.

దేశం కోసం అత్యున్నత పదవిని త్యాగం చేసిన అమ్మకి కొడుకుగా తమని ద్వేషించిన వాళ్ళని సైతం ప్రేమించాడాని కానీ తన ప్రజల మీద ప్రేమని మాత్రం ఎప్పుడూ వొదులుకోలేదు అని తెలిపారు.

మనుషులందర్నీ ఒకేలా ప్రేమించే మంచి మనసుని కొంతమంది ఎంత నిందించినా, ఎంత ద్వేషించినా చిరునవ్వుతో భరించాడు కానీ ప్రేమించటం మాత్రం మానుకోలేదన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా మహిళా, ఐఎన్ టి యు సి, యూత్ కాంగ్రెస్,సేవాదళ్, మైనారిటీ, ఓబీసీ సెల్ అద్యక్షులు - దొబ్బల సౌజన్య, కొత్తా సీతారాములు, వేజండ్ల సాయికుమార్, సయ్యద్ గౌస్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, పుచ్చకాయల వీరభద్రం, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్,మిక్కిలినేని నరేంద్ర,కార్పొరేటర్లు లకావత్ సైదులు నాయక్,చామకూరి వెంకటనారాయణ, మలీదు వేంకటేశ్వరరావు, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ కుమార్,జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, నగర కాంగ్రెస్ కమిటి అనుబంధ సంఘాల అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, నరాల నరేష్,షేక్ అబ్బాస్ భేగ్, దేవత్ శంకర్ నాయక్, కన్నం ప్రసన్నకృష్ణ,నగర కాంగ్రెస్ నాయకులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోజెడ్ల సత్యనారాయణ,సంపటం నరసింహారావు,షేక్ జానిమియా,యూసఫ్, జాకీర్ హుస్సేన్, నాళం సతీష్, బోడ శ్రావణ్, రజ్జీ, కాళంగి కనకరాజు, బీరెడ్డి రమేష్,కొలికపొంగు రమేష్ ,మహమూద్, బొమ్మ ఉదయ్, నూకారపు వేంకటేశ్వరరావు,గడ్డం వెంకటయ్య, షేక్ పాషా, జాని, జి వి వి ఎల్ నరసింహారావు, ముజాహిద్దీన్,నారపోగు సుదర్శన్, భూక్యా సురేష్ నాయక్, జగదీష్, పర్వత శ్రీనివాస్,హరినాథ్, కమతం రామకృష్ణ, బండి నాగేశ్వరరావు, గంగిశెట్టి శ్రీనివాస్, బెజ్జం గంగాధర్, అల్లే సాయికిరణ్, దండా ప్రసాద్, బిక్షపతి రాథోడ్, కలిమెల భద్రం,ఫరీద్ ఖాద్రి, సక్రూ, ఊరుకొండ చంద్రిక, అన్నపూర్ణ, ప్రతిభారెడ్డి, లక్ష్మీ, సుగుణ,కిరణ్, రమాదేవి , అభిరామ్ , రమణ, సందీప్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## వ్యవసాయ యోగ్యమైన ప్రతీ ఎకరాకు రైతు భరోసా

- కూసుమంచి మండల పర్యటనలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**సికే న్యూస్ ప్రతినిధి,కూసుమంచి :** గత మూడు నాలుగు రోజుల నుంచి రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ అవుతూ వస్తున్నాయని, రాష్ట్రంలో వ్యవసాయ యోగ్యమైన ప్రతీ ఎకరాకు రైతు భరోసా ఇస్తామని మరో రెండు మూడు రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తవుతుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. కూసుమంచి మండల పర్యటనలో భాగంగా నర్సింహుల గూడెం, పూరియా తండా, చింతల తండాలో బీటీ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. పోచారంలో అంతర్గత సీసీ రోడ్లకు, కూసుమంచిలో అంతర్గత సీసీ రోడ్లకు, బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా కూసుమంచి మండల కేంద్రంలో మంజూరైన జూనియర్ ప్రభుత్వ కళాశాల స్థలాన్ని పరిశీలించి వీలైనంత త్వరగా భవన నిర్మాణ పనులను ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయా కార్యక్రమాలను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ.... ఇందిరమ్మ రాజ్యంలో గతపాలకుల సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ వస్తున్నామని అన్నారు. 200 యూనిట్ల వరకు పేదలకు ఉచిత గృహ విద్యుత్ సరఫరా, రూ. 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు, ఆరోగ్య శ్రీ పథకం పరిమితి రూ. 10 లక్షలకు పెంపు, గురుకులాల్లో డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్ చార్జీలు 200 శాతం పెంపు, సన్న వడ్లకు క్వింటాల్ రూ. 500 రూపాయల బోనస్, గడిచిన ఉగాది నుండి రేషన్ ద్వారా సన్నబియ్యం పంపిణీ, నూతన రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం రైతులకు పెట్టుబడి క్రింద రూ. 10 వేల రూపాయలు అందిస్తే, ఇందిరమ్మ ప్రభుత్వం రూ. 12 వేల రూపాయలను రైతుల ఖాతాలో జమ చేస్తుందని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన భారీ అప్పులను చెల్లిస్తూ పేదల సొంత ఇంటి కల నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు చేస్తున్నామని అన్నారు. రాబోయే 3 సంవత్సరాలలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని, అర్హులందరికీ దశల వారీగా తప్పనిసరిగా ఇందిరమ్మ ఇల్లు అందుతుందని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, జిల్లా, నియోజకవర్గ, మండల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యతోపాటు క్రీడల్లో రాణించాలి...

- క్రీడల్లో గెలుపు ఓటమిలు సహజం.
- జిల్లాకు స్పోర్ట్స్ స్కూల్ మంజూరు.
- రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క.
- స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ చైర్మన్ శివసేన రెడ్డి.



**సికే న్యూస్ ప్రతినిధి ములుగు:**క్రీడల్లో గెలుపు ఓటమి సహజమని, గెలుపొందిన క్రీడాకారులు ఉప్పొంగిపోకుండా క్రీడ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని ఓటమి చెందిన క్రీడాకారులు కృంగిపోకుండా గెలుపు కోసం ప్రయత్నించాలని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.

గురువారం జిల్లా కేంద్రం లోని టాస్క్ సెంటర్ లో తాడ్వాయి, రంగాపూర్, ఏటూరు నాగారం, మంగపేట, లక్ష్మీపురం, జవహర్ నగర్, చిన్న గుంటూరు పల్లి, బండారుపల్లి జట్ల క్రీడాకారులకు రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ చైర్మన్ శివసేన రెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి క్రికెట్ కిట్లను, హ్యాండ్ బాల్ స్టేట్ లెవెల్ మెడల్స్ విన్నెర్స్ రాధిక ఇమ్రాన్ వాసు, రెజ్లింగ్ క్రీడాకారులకు సమ్మర్ కోచింగ్ సర్టిఫికెట్స్ ను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థిని విద్యార్థులు తమలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలుగులోకి తేవాలని, ప్రతి వేసవి కాలంలో క్రీడలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నదని అన్నారు. ప్రతి విద్యార్థికి క్రీడలు ఎదగడానికి తోడుపడతాయని, క్రీడల్లో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులు ఆరోగ్య కరంగా ఉంటారని తెలిపారు. ప్రతి విద్యార్థి ప్రతిరోజు నడక, పరుగు వ్యాయామం చేయాలని, ఎండకు ఎండి వానకు తడిసిన వారే ఆరోగ్యకరంగా ఉంటారని తెలిపారు.

ఈ సందర్భంగా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ చైర్మన్ శివసేన రెడ్డి తెలంగాణ గ్రామీణ క్రీడా రంగాన్ని బలోపేతం చేయాలన్న లక్ష్యంతో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ పనిచేస్తుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా ములుగు జిల్లాకు స్పోర్ట్స్ స్కూల్ మంజూరు చేశారని అన్నారు. మట్టిలో మాణిక్యాలను గుర్తించి వారి ప్రతిభకు ప్రోత్సాహం కల్పించాలన్న ఆశయంతో..పల్లెల నుంచి ప్రపంచ ఛాంపియన్లను తీర్చిదిద్దాలన్న సంకల్పంతో.. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జూలైలో సి ఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించుటకు రంగం సిద్ధమవుతోంది అని అన్నారు.

ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ సర్దార్ సింగ్, జూనియర్ అసిస్టెంట్ లావణ్య కుమారి,కోచ్ పైడిమల్ల సందీప్, రెజ్లింగ్ కోచ్ సతీష్, హ్యాండ్ బాల్ కోచ్ కుమార్, సైక్లింగ్ కోచ్ శ్రీరామ్, తదితరులు పాల్గొన్నారు.

# బాలుడి ప్రాణాలు కాపాడిన ఖమ్మం డా. ప్రవీణ్ కుమార్..



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:**మహబూబా బాద్ జిల్లాకు చెందిన మూడు సంవత్సరాల వయసు పి. షణ్ముక్ అనే బాలుడు మహబూబాబాద్ జిల్లా పాత పోచారం గ్రామం నుంచి గత ఏడాదిగా గొంతు నొప్పి, మింగలేక పోవడం, సరిగా తినలేక పోవడం అనే ఇబ్బందులతో చాలా హాస్పిటల్స్ లో చూపించిన ప్రయోజనం లేకపోవడం మరియు నొప్పి తగ్గకపోవడం తో డా. ఎమ్ జి వి ప్రవీణ్ ని ఈనెల 18 న సంప్రదించారు. ఖమ్మంలోని డా.ప్రవీణ్ ఈ ఎం టి హాస్పిటల్ ఇండోస్కోపి చేసి చూస్తే బాలుడు ఏదో మింగి ఉంటాడు అని అనుమానం వచ్చి ఎండోస్కోపీ లో అంగిలి భాగం డౌట్ పుల్ గా కనిపిస్తే దానికి సి టి స్కాన్ తీపించి, ఏదో ఆకారం ఉంది అని గమనించి ఫారిన్ బాడీ ఉంది అని నిర్ధారణ చేసి వెంటనే ప్రవీణ్ ఈ ఎన్ టి హాస్పిటల్ లో అడ్మిట్ చేసి ఎండోస్కోపీ విధానంతో ఆ ఫారిన్ బాడీ కపాలం మెదడు అడుగు అత్యంత సున్నితమైన భాగాన ఇరుక్కుని ఉన్న బుల్లెట్ ఆకారంలో పదునైన ఆట వస్తువుని అతి క్లిష్టమైన సర్జరీని 2 గంటల పాటు శ్రమించి చేసి ఎండోస్కోపీ విధానంతో బయటకు తీసి బాలుడి ప్రాణం కాపాడారు.. తీసిన తరువాత ఆ వస్తువు బాలుడు ఆడుకునే గన్ లో బుల్లెట్ గా గుర్తించారు. అది చాలా అతి సున్నితమైన బాగంలో సంవత్సరం పాటు ఇరుక్కుపోవడంతో బాలుడికి గొంతు నొప్పి విపరీతంగా రాగా, అలానే వదిలేసి సకాలంలో ఇప్పటికీ గుర్తించ లేకపోతే కపాలంలో నుండి మెదడు వరకు చొచుకునిపోయే అవకాశం ఉండేది అని, పక్కన అతి సున్నితమైన మెదడుకి రక్తం సరఫరా చేసే రక్త నాళాలను డామేజ్ చేసే అవకాశం ఉండేది అని, ఆ ప్రమాదం నుంచి సేఫ్ గా బాలుడిని రక్షించగలిగాం అని ప్రవీణ్ ఈ ఎన్ టి హాస్పిటల్ అధినేత డా ఎం జి వి ప్రవీణ్ తెలిపారు. బాలుడు జూన్ 19 న క్షేమంగా డిశ్చార్జ్ అయ్యారు.. ఇలాంటి పదునైన వస్తువులతో ఆడేటప్పుడు తల్లిదండ్రులు తమ పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలి అని డా.. ప్రవీణ్ సూచించారు..

# శిక్షణ పొందితే సాధించనిది ఏమీ లేదు.

- కుటుంబానికి భారం కాకుండా తల్లిదండ్రులకు భరోసాగా ఉండాలి.
- కంపెనీలు రాకతో ములుగు జిల్లా అభివృద్ధి.
- రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క



**సికే న్యూస్ ప్రతినిధి ములుగు:**యువతి, యువకులు ఉన్నత చదువులు చదివి ఉద్యోగ అవకాశాలు పొందాలని, యువత కుటుంబాలకు భారం కాకుండా తల్లిదండ్రులకు భరోసాగా ఉండాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.

గురువారం జిల్లా కేంద్రంలోని టాస్క్ సెంటర్లో టెక్నికల్, నాన్ టెక్నికల్ కోర్సులలో శిక్షణ పొందిన 100 మంది నిరుద్యోగులలో పలు కంపెనీలలో ఉద్యోగాలకు ఎంపికైన 51 మంది యువతకు నియామక పత్రాలను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ చైర్మన్ శివసేన రెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రవిచందర్ సమక్షంలో అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ పలు కంపెనీల ద్వారా శిక్షణ పొంది ప్రతిభ పెంపొందించుకుంటే సాధించనది ఏమీ లేదని అన్నారు.

ఎక్కువ వేతనం రావడం లేదని నిరాశ చెందకుండా వచ్చిన ఉద్యోగ అవకాశాలను చేస్తూనే ఎక్కువ వేతనం వచ్చే ఉద్యోగ అవకాశాల కోసం ప్రయత్నం చేయాలని సూచించారు. జిల్లాలో ఏర్పాటు చేస్తున్న పలు కంపెనీలను కాపాడుకుంటూనే ఇతర కంపెనీలు రావడానికి ప్రయత్నించాలని, కంపెనీలు రాకతో ములుగు నియోజకవర్గం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతుందని అభిప్రాయపడ్డారు. నిరుద్యోగ యువతీ యువకులకు ప్రతిభ పెంపొందించుకోవడానికి టాస్క్ సెంటర్ ఆధ్వర్యంలో ఆరు నెలల క్రితం శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని, ఇప్పటికీ శిక్షణ పొందిన వంద మందిలో 51 మంది యువతక

ఉద్యోగ అవకాశాలు పొందారని అన్నారు. టాస్క్ సెంటర్ ఆవరణంలో శ్రీయ ఇన్ఫోసియస్ కంపెనీ ఏర్పాట్లు చేసి అందులో ముగ్గురికి ఉద్యోగ అవకాశం కల్పించడం జరిగింది. నేడు యువత నిరక్షరాస్యత నుండి అక్షరాస్యతకు ఎదిగి ఉద్యోగ అవకాశాలు పొందడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. 40 కంపెనీలకు చెందిన యజమానులు ములుగు జిల్లాలో పర్యటించారని, 10 గ్రామాలను దత్తత తీసుకొని గ్రామాల అభివృద్ధికి తోడ్పడుతున్నారని తెలిపారు.

ఈ రోజున 16 కంపెనీ లు పాల్గొన్నారని తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మంత్రి సీతక్క ఒక శక్తి లాగా పనిచేస్తూ ఇప్పటికే పలు కంపెనీలు రావడానికి కృషి చేయడంతో పాటు ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని ప్రారంభించబోతున్నారని, కంపెనీలు ఎదగడానికి ఉద్యోగులు కృషి చేస్తే వేతనాలు పెరుగుతాయని అన్నారు. ఎదుగుదలకు హద్దులేదని, చిన్న ఉద్యోగమని చులకన చేయవద్దని సూచించారు.

ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ సిన్హా – టాస్క్ సిఇఒ ప్రదీప్ రెడ్డి – టాస్క్ ప్లేస్‌మెంట్ డైరెక్టర్ సేవ్న రెడ్డి – టాస్క్ రీజినల్ సెంటర్స్ హెడ్

సుధీర్ – టాస్క్ క్లస్టర్ మేనేజర్

రవి – సిఇఒ, శ్రీయా ఇన్ఫోటెక్

వినోద్ – సిఎస్ఆర్ ఇన్‌ఛార్జి

బాలా – కాగ్నిజెంట్ సిఎస్ఆర్ బృందం, డొమైన్: ఐటి, ఐటిఇఎస్, ఫార్మా, బ్యాంకింగ్, మార్కెటింగ్, అమ్మకాలు, వ్యవసాయం, ఫైనాన్స్ మరియు నాన్ బ్యాంకింగ్, కంపెనీలకు చెందిన యాజమాన్యాలు టాస్క్ రీజినల్ సెంటర్ లో శిక్షణ పొందిన 100 మంది యువత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సాయిరామ్ హాస్పిటల్స్ లో ఘనంగా వరల్డ్ కిడ్నీ క్యాన్సర్ డే అవగాహన కార్యక్రమం




**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:**

ఖమ్మం లో మొట్టమొదటి సారిగా ఫ్రీ కాన్సర్ సెకండ్ ఒపీనియన్ క్లినిక్, ఈ ఎమ్ ఐ ఫెసిలిటీ అండ్ ఫీవర్ క్లినిక్ ప్రారంభించిన సాయిరామ్ హాస్పిటల్స్

ముఖ్య అతిథిగా హాజరైన ఖమ్మం జి జి హెచ్ అండ్ ప్రభుత్వ వైద్య కళాశాల మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎల్. కిరణ్ కుమార్

అవగాహనా కార్యక్రమంలో పాల్గొన్న వందకు పైగా స్టూడెంట్స్

జూన్ 19, 2025: ప్రపంచ కిడ్నీ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా సాయిరామ్ హాస్పిటల్స్ ప్రాంగణంలో కిడ్నీ క్యాన్సర్ అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కిడ్నీ క్యాన్సర్ గురించి ప్రజలలో అవగాహన కల్పించడం, ముందస్తు గుర్తింపును ప్రోత్సహించడం, రోగులు, వారి కుటుంబాలకు నిపుణుల సంప్రదింపుల ద్వారా మద్దతు అందించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ సునీల్ కుమార్ జంగాలా ఆధ్వర్యంలో సాయిరామ్ హాస్పిటల్ వైద్య నిపుణులు, కిడ్నీ క్యాన్సర్ లక్షణాలు, ప్రమాద కారకాలు, నివారణ, చికిత్స గురించి సమాచారాన్ని అందించారు.

ఖమ్మం జి జి హెచ్ అండ్ ప్రభుత్వ వైద్య కళాశాల మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎల్. కిరణ్ కుమార్ మాట్లాడుతూ "గత కాలంలో అంటువ్యాధులు చాలా ఎక్కువగా ఉండేవి, ఇప్పుడు అవి తగ్గుముఖం పట్టి, కాన్సర్ సంబంధిత వ్యాధులు ఎక్కువయ్యాయి, కాన్సర్ మహమ్మారిలా మారి ప్రాణాంతకం కాకముందే గుర్తించి చికిత్స పొందడం ఉత్తమం" అని అన్నారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ సునీల్ కుమార్ జంగాల ఎం.డి తో పాటు డాక్టర్ స్వాతి జంగాల చైర్మన్, శ్రీధర్ జంగాల – డైరెక్టర్, డాక్టర్ వెంకటేష్ సి.ఈ.ఓ, డాక్టర్ విజేష్ వర్మ నెఫ్రోలోజిస్ట్ డాక్టర్ వెంకటేష్ పున్న సర్జికల్ ఆంకాలజిస్ట్ అండ్ డాక్టర్ త్రిశూల్ రెడ్డి జనరల్ ఫిజీషియన్ పాల్గొన్నారు.

కార్యక్రమం లో భాగంగా ఖమ్మం లో మొట్టమొదటి సారిగా ఫ్రీ కాన్సర్ సెకండ్ ఒపీనియన్ క్లినిక్ ను ప్రారంభించారు, ఎవరికైతే కాన్సర్ నిర్ధారణ పై సందేహాలు ఉంటె ఫ్రీ గా సాయి రామ్ హాస్పిటల్స్ కాన్సర్ సెకండ్ ఒపీనియన్ క్లినిక్ ని సందర్శించొచ్చు. వీటితో పాటు చికిత్స ఖర్చులను సులభమైన వాయిదాలలో చెల్లించే సౌకర్యం(ఈ ఎమ్ ఐ) అందుబాటులోకి తీసుకొచ్చారు. ఇక రాబోయే వర్షాకాలంలో జ్వరాలు, ఇన్ఫెక్షన్ల నివారణ కోసం ప్రత్యేక ఫీవర్ క్లినిక్ కూడా అందుబాటులోకి తీసుకొచ్చారు

# దార్తి అబాజాన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ యోజన క్యాంపుల నిర్వహణ.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 19,** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన దార్తి అబాజాన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ యోజన క్యాంపులు ఐటీడీఏ ఏజెన్సీ ఏరియా పరిధిలో 10 మండలాలలో 11 గ్రామాలలో క్యాంపులు నిర్వహించి సంబంధిత అధికారుల ద్వారా గ్రామ సభలలో గిరిజనులు వివిధ పథకాలకు నమోదు సంబంధించిన కార్డుల రిపోర్టు అధికారుల ద్వారా తెప్పించడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఏజెన్సీ ఏరియా పరిధిలోని మండలాలు బూర్గంపాడు,చర్ల, పాల్వంచ, అన్నపురెడ్డిపల్లి, అశ్వరావుపేట, చంద్రుగొండ, దమ్మపేట, ములకలపల్లి, పినపాక, సుజాతనగర్, మండలాలలో గ్రామపంచాయతీ, ఎంపీపీ పాఠశాలలో,11 సదస్సులు నిర్వహించడం జరిగిందని, ఈ సదస్సులకు 2008 మంది గిరిజనులు పీఎం కిషన్, ఆధార్ కార్డులు, ఆయుష్మాన్ భారత్ కార్డులు, జన్ధన్, కులం సర్టిఫికెట్లు, ఎన్ఆర్ఈజీఎస్ కార్డుల కోసం పేర్లు నమోదు చేసుకోగా,854 మందికి రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని ఆయన అన్నారు.

వివిధ మండలాల ఎంపీడీవోలు, ఎంపీవోలు, తాసిల్దారులు, మరియు వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు, పంచాయతీ సెక్రటరీలు మీసేవ సెంటర్ ప్రతినిధుల ద్వారా రిజిస్ట్రేషన్ కార్యక్రమం చేయించడం జరిగిందని ఆయన అన్నారు.



CK NEWS చంద్ర కాంత్ తెలుగు దినపత్రిక

# పొలిటికల్ "గేమ్" ఛేంజర్

పోలవరం ప్రాజెక్టు ఇంత వరకూ పూర్తి కాలేదు. 2014లో రాష్ట్ర విభజన జరిగిన తర్వాత పోలవరం ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం జాతీయ హెూదాగా ప్రకటించింది. అయితే 2014లో ఏర్పాటయిన తెలుగుదేశం ప్రభుత్వం కానీ, 2019 లో ఏర్పడిన వైసీపీ ప్రభుత్వం కానీ పూర్తి చేయలేకపోయింది. 2024లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును 2027 కల్లా పూర్తి చేసి సాగునీరు అందిస్తామని చెబుతుంది. అయితే పోలవరం పూర్తికాకముందే ఇప్పుడు బనకచర్ల ప్రాజెక్టు రెండు తెలుగు రాష్ట్రాల్లో మంట పుట్టిస్తుంది. పోలవరమే పూర్తిచేయలేని ప్రభుత్వాలు ఈ బనక చర్ల ప్రాజెక్టును ఏ మేరకు పూర్తి చేస్తాయన్నది ఇప్పుడు చర్చనీయాంశమైంది.

**ఎనభై వేల కోట్ల రూపాయలు...**

బనకచర్ల ప్రాజెక్టు అంచనా వ్యయమే ఎనభై వేల కోట్ల రూపాయలు. కేంద్ర ప్రభుత్వం కూడా ఇప్పట్లో సహకరించే పరిస్థితి లేదు. అదే సమయంలో పోలవరం ప్రాజెక్టుతో పాటు అమరావతి రాజధాని నిర్మాణ పనులను కూడా వేగంగా పూర్తి చేయాలి. ఇటువంటి పరిస్థితుల్లో బనకచర్ల ప్రాజెక్టు గేమ్ ఛేంజర్ అని చంద్రబాబు చెబుతున్నప్పటికీ, రాయలసీమకు గోదావరి నీటిని తరలించేందుకు అంటున్నప్పటికీ ఆచరణలో ఎంత వరకూ సాధ్యమన్న కామెంట్స్ ఆంధ్రప్రదేశ్ లోనే వినిపిస్తున్నాయి. ఎనభై వేల కోట్ల రూపాయల నిధుల సేకరణతో పాటు భూములను రైతుల నుంచి సేకరించడం కూడా ప్రస్తుత ప్రభుత్వానికి బనకచర్లప్రాజెక్టు విషయంలో సవాల్ గా మారనుంది.

**ప్రతిష్టాత్మకంగా తీసుకున్న చంద్రబాబు...**

బనకచర్ల ప్రాజెక్టును చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా భావిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌కు అనుమతి ఇవ్వాలంటూ ప్రధాని మోదీతో పాటు కేంద్రమంత్రులు అమిత్ షా, సీఆర్ పాటిల్‌కు అనేకసార్లు వినతి చేశారు కూడా. ఈ క్రమంలో ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి తొలి అడుగుపడింది. బనకచర్ల ప్రాజెక్ట్‌పై కేంద్ర పర్యావరణ నిపుణుల అంచనాల కమిటీ మంగళవారం సమావేశమయింది.పర్యావరణ అనుమతులపై ఈ సమావేశంలో చర్చించారు. ప్రొఫెసర్ చక్రపాణి నేతృత్వంలో ఈ కమిటీ ఏర్పాటు అయ్యింది. కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ కార్యాలయం నుంచి వర్చువల్‌గా ఈ కమిటీ సమావేశమైంది. ఇందులో భాగంగా ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను ఈ కమిటీ పరిశీలించింది. బనకచర్ల ప్రాజెక్ట్ వల్ల కలిగే పర్యావరణ ప్రభావాన్ని కమిటీ అంచనా వేయనుంది. తర్వాత కేంద్ర ప్రభుత్వానికి బనకచర్ల ప్రాజెక్టుపై నివేదిక సమర్పించనురి.

**తెలంగాణ అభ్యంతరాలు...**

అయితే బనకచర్ల ప్రాజెక్టను అనుమతించకూడదని, రిజెక్ట్ చేయాలంటూ తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడి ఈఏసీకి లేఖ రాశారు. తెలంగాణ ప్రభుత్వం అనుమతి లేకుండా, ముందస్తు సమాచారం ఇవ్వకుండానే ఈ ప్రాజెక్టును చేపడుతున్నారని తెలిపారు. గోదావరి నీటిని కృష్ణలో కలిపేందుకు ప్రయత్నం చేస్తున్నారని, దీని వల్ల తెలంగాణ హక్కులను హరించినట్లు అవుతుందని తెలంగాణ ప్రభుత్వం అభ్యంతరం చెబుతుంది. మరొక వైపు ప్రస్తుతమున్న తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై విపక్షమైన బీఆర్ఎస్ నుంచి కూడా వత్తిడిపెరుగుతంది. ఈ నేపథ్యంలో నేడు ఉత్తమ్ కుమార్ రెడ్డి అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. పోలవరమే పూర్తి కాకుంటే... బనకచర్లపై ఈ రగడ ఏందని ఏపీ నేతలు అంటున్నప్పటికీ మొత్తం మీద బనకచర్ల పొలిటికల్ గేమ్ ఛేంజర్ గా మారిందనే చెప్పాలి.

# ఎముకలు బలంగా ఉండాలంటే.. వీటిని తీసుకోవాలి!



వయసు మీద పడుతున్న కొద్దీ ఎముకలు సహజంగా బలహీనపడుతుంటాయి. దీంతో ఫ్రాక్చర్లు, ఆస్టియో పోరోసిస్, ఇతర సమస్యల బారిన పడే రిస్క్ పెరుగుతుంది. కానీ, వయసు పెరుగుతున్నా, వృద్ధాప్యంలోకి అడుగు పెట్టినా ఎముకలు దృఢంగా ఉండాలంటే అందుకు కొన్ని చర్యలు తీసుకోవాలి.

**క్యాల్షియం**

ఎముకలకు తగినంత క్యాల్షియం అందేలా చూసుకోవాలి. ఇందుకోసం క్యాల్షియం తగినంత ఉండే పదార్థాలకు ప్రాధాన్యం ఇవ్వాలి. పాలు, పెరుగు, చీజ్, క్యాబేజీ, బ్రొకోలీ, నట్స్, సీడ్స్ తీసుకోవాలి. 50 ఏళ్లు దాటిన వారు రోజు మొత్తం మీద 1000 నుంచి 2000 మిల్లీ గ్రాముల క్యాల్షియం అందేలా చూసుకోవాలి. అది సాధ్యం కాకపోతే వైద్యుల సూచనతో క్యాల్షియం సప్లిమెంట్ తీసుకోవచ్చు.

**విటమిన్ డీ**

క్యాల్షియం మన ఎముకలకు సరిగ్గా పట్టాలంటే అందుకు విటమిన్ డీ లోటు ఉండకూడదు. సూర్యోదయం, సూర్యాస్తమయం సమయాల్లో సూర్యరశ్మి పడేలా చూసుకుంటే మన శరీరంలో విటమిన్ డీ తయారవుతుంది. చేపలు, గుడ్డు పచ్చసొన, డైరీ ఉత్పత్తుల్లోనూ విటమిన్ డీ ఉంటుంది.

**వ్యాయామాలు**

రోజువారీగా శారీరక వ్యాయామాలు చేయాల్సి ఉంటుంది. అప్పుడే ఎముకలు బలంగా ఉంటాయి. నడక, జాగింగ్, డ్యాన్స్, బరువులు ఎత్తడం వంటి వన్నీ ఎముకల సామర్థ్యాన్ని పెంచుతాయి. రన్నింగ్, బ్రిస్క్ వాక్ కూడా చేసుకోవచ్చు.

**వీటికి దూరం**

పొగతాగే అలవాటు, మద్యపాన సేవనం కూడా ఎముకల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. పొగతాగడం ఎముకల సాంద్రతను తగ్గిస్తుంది. మన శరీరం క్యాల్షియంను గ్రహించే సామర్థ్యాన్ని మద్యపానం దెబ్బతీస్తుంది.

**పరీక్షలు**

ఎముకల సాంద్రత ఏ మేరకు ఉందో చెప్పే బోన్ డెన్సిటీ టెస్టింగ్ చేయించుకోవాల్సి రావచ్చు. ఎక్స్ రే, స్కాన్ కూడా తీసుకోవాల్సి ఉంటుంది. దీని ద్వారా నష్టం జరగకముందే నివారణ చర్యలు తీసుకోవచ్చు.

# ఈ అలవాట్లు ఉంటే.. మీకు కచ్చితంగా షుగర్ వస్తుంది



ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు పెద్దలు.. ఈ ఆధునికి యుగంలో మన ఆహారపు అలవాట్లు మనకు చాలా రోగాలను తెచ్చిపెడుతున్నాయి. అందులో ఎక్కువ మందికి డయాబెటిస్? సమస్య. చాలా మంది డయాబెటిస్ సమస్యతో బాధ పడుతున్నారు. అటువంటి వాళ్లు ఆహారం విషయంలో ఎంత జాగ్రత్తగా ఉంటే మంచిది. ఎంత జాగ్రత్తగా ఉంటే ఆరోగ్యం అంత బాగుంటుంది. నిజంగా మనం తీసుకునే ఆహారాన్ని బట్టి మన ఆరోగ్యం మన మొత్తం ఆరోగ్యం మరియు శ్రేయస్సులో ఆహారపు అలవాట్లు కీలక పాత్ర పోషిస్తాయి. ప్రతి ఒక్కరి ఆహార అవసరాలు మరియు ప్రాధాన్యతలు భిన్నంగా ఉంటాయి ..మధుమేహం అదుపులో ఉండాలంటే పాటించవలసిన ఆహార నియమాలను ఇప్పుడు చూద్దాం. . .

**అధిక చక్కెర ఎంత హాని తెలుసా**

చక్కెర అధికంగా ఉన్న ఆహార పదార్థాలు తీసుకోవడం వల్ల తృణధాన్యాలు, పండ్లు, కూరగాయలు వంటి ప్రయోజనకరమైన ఆహారాల వినియోగం తగ్గిపోతుంది. ఇవన్నీ శరీరానికి అవసరమైన కీలకమైన ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు, ఇతర ముఖ్యమైన పోషకాలకు ముఖ్యమైన మూలాలు. అధిక చక్కెర వినియోగం టైప్ 2 మధుమేహం పెరుగుతుంది.

**ప్రాసెస్ చేయబడిన కార్బోహైడ్రేట్లు**

కార్బొహైడ్రేడ్లు శక్తిని ఇస్తాయి. వీటిని తక్కువ నీటితో జీర్ణం చేసుకోవచ్చు. తెల్ల రొట్టె, తెల్ల బియ్యం పాస్తా శుద్ధి చేసిన ధాన్యాలు సులభంగా జీర్ణమవుతాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిని పెంచుతాయి.

**ఫైబర్ లేకపోవడం**

ఫైబర్ లేకపోవడం వల్ల, శరీరంలో అనేక రకాల సమస్యలు పెరుగుతాయి. ఎందుకంటే ఫైబర్ తగినంత మొత్తంలో తీసుకోకపోతే, ఉబ్బరం, మలబద్ధకం వంటి సమస్యలతో పాటు డయాబెటిక్ కూడా పెరుగుతుంది. తృణధాన్యాలు, పండ్లు, కూరగాయలు , చిక్కుడులో ఫైబర్ అధికంగా ఉంటుంది. డైటరీ ఫైబర్ లేని ఆహారం వల్ల రక్తంలో గ్లూకోజ్ స్థిరంగా ఉండదు, దీని వలన ఇన్సులిన్ సెన్సిటివిటీ పెరుగుతుంది . రక్తంలో చక్కెర స్థాయిలు ఫైబర్ ద్వారా బాగా నియంత్రించబడతాయి.

**అనారోగ్య కొవ్వులు**

కొవ్వు ఉన్న పదార్థాలు తీసుకోవడం వల్ల టైప్ 2 డయాబెటిస్ వృద్ధి చెందుతుంది. ప్రాసెస్ చేయబడిన , వేయించిన ఆహార పదార్థాలతో పాటు పాల ఉత్పత్తులలో అధిక కొవ్వు ఉంటుంది. వీటిని తీసుకోవం వల్ల ఊబకాయం పెరిగి.. ఇన్సులిన్ తగ్గుతుంది.

**అతిగా తినడం**

క్రమం తప్పకుండా అధికంగా తినడం వల్ల బరువు పెరుగుట మరియు ఊబకాయం ఏర్పడుతుంది., ఇది టైప్ 2 డయాబెటిస్‌కు ముఖ్యమైన ప్రమాద కారకాలు.

**భోజనం వేళలు పాటించకపోవడం**

భోజన వేళలు కూడా పాటించాలి. ఆహారపు అలవాట్లు మారితే రక్తంలో చక్కెర నియంత్రణను దెబ్బతీస్తుంది. మీరు ఆకలితో అలమటిస్తున్న సందర్భంలో మానసిక కల్లోలం మరియు చికాకు కలిగించే వైఖరి చాలా సాధారణం. మీ శరీరంలో బ్లడ్ షుగర్ స్థాయి తక్కువగా ఉండటం వల్ల, మీరు త్వరగా చికాకు పడతారు. మీరు దీన్ని అలవాటు చేసుకుంటే లక్షణాలు తీవ్రమవుతాయి. మీరు మరింత ఒత్తిడికి గురవుతారు మరియు నిర్ణయాలు తీసుకోవడంలో ఇబ్బందులను ఎదుర్కొంటారు


**ఫాస్ట్ ఫుడ్స్**

ఫాస్ట్ ఫుడ్స్ తరచుగా తీసుకోవడం వల్ల బరువు పెరగడంతో పాటు , ఇన్సులిన్ తగ్గిపోతుంది. దీని వలన మధుమేహం వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది, వీటిలో అనారోగ్యకరమైన కొవ్వులు, చక్కెరలు, సోడియం అధికంగా ఉంటాయి.

అధిక రక్తపోటుతో అధిక ముప్పు

పొగతాగడం, మద్యపానం అలవాట్లతోనూ నష్టమే

చురుకైన జీవనశైలితో సానుకూల ఫలితాలు



# గుండెకు ఇవి పెద్ద శత్రువులు!

కరోనరీ హార్ట్ డిసీజ్ అనేది గుండె పోటుకు ఎక్కువగా కారణమవుతుంది. నిజానికి గుండె జబ్బులకు కారణం అయ్యే వాటి నియంత్రణ మన చేతుల్లోనే ఉంటుంది. చాలా మంది దీనిపై శ్రద్ధ లేక గుండె జబ్బులు పెరిగిపోయేలా చేసుకుంటారు. ఎక్కువ మందిలో గుండె జబ్బులకు కారణమవుతున్న ఐదు రిస్క్ అంశాలను పరిశీలించినట్టయితే..

**అధిక రక్తపోటు**

గుండె జబ్బులకు అధిక రక్తపోటు అతిపెద్ద ముప్పు కాగలదు. హార్ట్ ఎటాక్ బాధితులకు చికిత్స చేసే వైద్యులు చెప్పేది ఇదే. ధమనుల ద్వారా రక్తం ప్రవహించే సమయంలో పడే ఒత్తిడే రక్తపోటు. అధిక రక్తపోటు ఉంటే అది గుండె పైనే కాదు, మూత్రపిండాలు, మెదడు, ఇతర అవయాలపైనా చూపుతుంది. వైద్యులు సూచించిన ఔషధాలు తీసుకుంటూ, జీవనశైలిలో మార్పులు చేసుకోవడం ద్వారా రక్తపోటును అదుపులో పెట్టుకోవచ్చు.

**ఆహారం**

అనారోగ్యానికి దారితీసే ఆహారానికి దూరంగా ఉండాలి. అధిక చక్కెరలు, సోడియం కొలెస్ట్రాల్ ను పెంచుతాయి. ధమనుల గోడల్లో కొలెస్ట్రాల్ చేరిపోతుంది. రక్తనాళాల గోడలు కుచించుకుపోతాయి. దీంతో రక్త ప్రవాహం సాఫీగా సాగదు. ఫలితంగా హార్ట్ ఎటాక్ రిస్క్ పెరుగుతుంది.

**మద్యపానం**

రోజులో మూడు కంటే ఎక్కువ డ్రింక్ లు (ఆల్కహాల్/5 శాతం ఆల్కహాల్) తాగడం వల్ల కూడా హాని జరుగుతుంది. రక్తపోటు పెరుగుతుంది. దీనివల్ల గుండెపై ముప్పు పెరిగిపోతుంది. గుండె కండరాలపై ఒత్తిడి పడి గుండె జబ్బులకు కారణమవుతుంది.

**చలనం లేని జీవనం**

జీవనశైలి నిశ్చలంగా ఉండకూడదు. చురుగ్గా ఉండాలి. ఎలాంటి అనారోగ్యం లేకపోయినా సరే, శారీరక వ్యాయామం లోపించడం వల్ల గుండె జబ్బులకు దారితీస్తుంది. అధిక రక్తపోటు, మధుమేహం, చెడు కొలెస్ట్రాల్ సమస్యలు పలకరిస్తాయి.

**పొగతాగడం**

గుండెకు పొగతాడం కూడా ముప్పు తెచ్చి పెడుతుంది. సిగరెట్ లోని రసాయనాలు రక్తం మందమయ్యేలా చేస్తాయి. దీంతో క్లాట్స్ ఏర్పడతాయి. దీనివల్ల రక్త సరఫరా తగ్గుతుంది. దీంతో గుండె జబ్బుల రిస్క్ పెరిగిపోతుంది.

# దీపికను రీప్లేస్ చేసిన రష్మిక.. అసలేం జరుగుతోంది?



బ్లాక్ బస్టర్ 'కాక్ టెయిల్' ఫ్రాంచైజీలో కొత్త సినిమా వస్తోంది అంటే యూత్‌లో సహజంగానే ఆసక్తి ఉంటుంది. ఫ్రాంచైజీ మొదటి సినిమాలో దీపికా పదుకొనే- సైఫ్ అలీ ఖాన్ మధ్య రొమాన్స్ హృదయాలను దోచుకుంది. ఇందులో డయానా పెంటీ ఒక కీలక పాత్రను పోషించింది. పార్ట్ 1 విజయం సాధించిన తర్వాత హోమి అదాజానియా కాక్‌టెయిల్ 2ను రూపొందించడానికి సిద్ధమైనా కానీ, ఇంతకాలం ఇది సాధ్యపడలేదు. తాజా సమాచారం మేరకు, ఫ్రాంచైజీ రెండో సినిమాలో పూర్తిగా తారాగణం మారుతుందని తెలిసింది. మొదటి భాగంలో సైఫ్ ఖాన్ నటించగా, ఈసారి ఆ స్థానంలో షాహిద్ కపూర్ రీప్లేస్ చేస్తున్నాడు. కథానాయికలుగా కృతి సనన్, రష్మిక మందన్న ఈ సీక్వెల్‌లో భాగమవుతారని పుకార్లు వినిపిస్తున్నాయి. ఈ రొమాంటిక్ కామెడీ 2025 ఆగస్టులో సెట్స్ పైకి వెళ్తుందని వార్తలు వచ్చాయి. తాజా సమాచారం మేరకు.. 'కాక్‌టెయిల్ 2' వచ్చే ఏడాది చివరి నాటికి పెద్ద స్క్రీన్‌లలోకి రావచ్చని అంచనా.బాలీవుడ్ మీడియా కథనం ప్రకారం... భారతదేశం సహా యూరప్‌లోని కొన్ని సుందరమైన లొకేషన్లలో చిత్రీకరించనున్నట్లు సమాచారం. ప్రధాన తారాగణంతో పాటు టీమ్ విదేశాలకు వెళ్లేందుకు ఎగ్జయిటింగ్ గా వేచి చూస్తోందని తెలిసింది. ఈ రెండవ భాగానికి కూడా హోమి అదాజానియా దర్శకత్వం వహిస్తారు. దినేష్ విజన్ ఇంతకుముందు కాక్టెయిల్ కోసం ఇంతియాజ్ అలీతో కలిసి స్క్రిప్టును మలిచారు. కానీ సీక్వెల్ కోసం లవ్ రంజన్ పని చేస్తున్నారని సమాచారం.

షాహిద్ ప్రస్తుతం విశాల్ భరద్వాజ్ తదుపరి చిత్రంలో నటిస్తున్నాడు. అర్జున్ ఉస్తారా అనేది మూవీ టైటిల్. కృతి విషయానికొస్తే ధనుష్ సరసన ఆనంద్ ఎల్ రాయ్ - తేరే ఇష్క్ మే- చిత్రంలో నటించింది. మరోవైపు రష్మిక, కాక్టెయిల్ 2 లో నటించే ముందు ఆయుష్మాన్ ఖురానాతో - థమా- షూటింగ్ పూర్తి చేసుకుంటుంది.



క్రిస్టెన్ స్టీవర్ట్ భీకర మైన వైఖరితో రెడ్ డ్రెస్‌ని రాక్స్ చేసింది



రుహానీ శర్మ చీర వైబ్స్‌లో చక్కదనాన్ని పునర్నిర్వచించింది

# ఢిల్లీ వర్సెస్ రోలెక్స్ పిడుగుద్దులు!



ఎ ల్ సీ యూ నుంచి 'ఖైదీ 2' కి సర్వం సిద్ధమవుతోంది. ఎల్ సీయూలోనే ఓ వండర్ గా చిత్రాన్ని లోకేష్ అండ్ టీమ్ ప్లాన్ చేస్తోంది. ఇప్పటికే ప్రీ ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగుతున్నాయి. ఢిల్లీ వర్సెస్ రోలెక్స్ పాత్రలు ఎలా ఉంటాయి? అన్న దానిపై అప్పుడే క్యూరియాసిటీ మొదలైంది. డ్రగ్స్ సామ్రాజ్యాన్ని కూకట వేళ్లతో పెకిలించిన కారకుడిపై రోలెక్స్ ప్రతీకారంతో రగిలిపోతున్నాడు. కారకుడిని తెచ్చిన వాడికి లైఫ్ టైమ్ సెటిల్ మెంట్ ఆఫర్ ఇచ్చాడు. రోలెక్స్ అండ్ టీమ్ ఢిల్లీ కోసం ఎలాంటి అన్వేషణ్ మొదలు పెట్టంటలి? ఢిల్లీ- కర్నన్ మధ్య సంబంధం ఏంటి? అనే దానిపై కూపీ మొదలవుతుంది. రోలెక్స్ ప్రతిదాడి ఎలా ఉంటుంది? ఢీల్లీ -కర్నన్ సంయుక్త ద్వయం రోలెక్స్ ని ఎలా ఎదుర్కొన బోతున్నారు? అన్నది ఖైదీ- 2 లో పీక్స్ లో ఉండబోతుంది. కెప్టెన్ లోకేష్ తనదైన ట్రీట్ మెంట్ తో ఎల్ సీయూ కొనసాగింపు ఎలా ఉంటుంది? అన్నది మరింత ఇంట్రెస్టింగ్. ఇంకా 'ఖైదీ '2 లో మరిన్ని కొత్త పాత్రలు యాడ్ అవుతున్నాయి. చియాన్ విక్రమ్ కూడా ఓ కీలక పాత్ర పోషిస్తు న్నారు. డ్రగ్స్ సామ్రాజ్యంలోకి చియాన్ ఎంట్రీ ఎలా ఉండబోతుంది? కొత్త పాత్రలు ఇంకెంత గ్రిప్పింగ్ గా ఉంటాయి? అన్న దానిపై సస్పెన్స్ మొదలైంది. అలాగే సినిమాలో అనుష్క శెట్టి కూడా నటిస్తున్నట్లు ప్రచారం జరిగింది. అయితే ఆ ప్రచారాన్ని ఖైదీ టీమ్ ఖండించింది. అనుష్కను ఎలాంటి పాత్ర కోసం అప్రోచ్ అయినట్లు వెల్లడించలేదు.ప్రస్తుతం లోకేష్ కనగరాజ్ 'కూలీ' పనుల్లో బిజీగా ఉన్నాడు. ఆగస్టు 14న చిత్రం రిలీజ్ అవుతుంది. అటుపై లోకేష్ 'ఖైదీ 2' పనుల్లో పూర్తి స్థాయిలో బిజీ అవుతాడు. మరోవైపు ఈ సినిమాకు సంబంధించి లోకేష్ టీమ్ సీరియస్ గా పనిచేస్తోంది. రతన్ కుమార్-ధీరజ్ వైదే లోకేష్ రైటింగ్ టీమ్ లో కీలక సభ్యులు. రైటింగ్ కి సంబంధించిన లోకేష్ కొలాబ్రిషన్ అంతా వీళ్లతోనే.